# ప్రజాభూమి

Prajabhoomi Telugu Daily

www.prajabhoomi.com




జడ్జ్ చేయకండి.. నన్ను బతకనివ్వండి

...సినిమాలో


తెలంగాణ ఎడిటర్: విప్పల చంద్రశేఖర్ | గురువారం 7-11-2024 | పేజీలు: 8 | వెల : అమూల్యం


## నాణ్యమైన విద్య అందించడమే

# ప్రభుత్వ లక్ష్యం

### సీఎం రేవంత్‌రెడ్డి

(ప్రజాభూమి ప్రతినిధి) హైదరాబాద్:

నాణ్యమైన విద్య అందించడమే తమ లక్ష్యమని.. అందరికీ విద్య, వైద్యం, ఉపాధి అవకాశాలు కల్పించాల్సిన బాధ్యత తమ ప్రభుత్వంపై ఉందని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. వైరా, మధిర నియోజకవర్గానికి చెందిన గురుకుల విద్యార్థులు సచివాలయంలో ముఖ్యమంత్రిని కలిసి డైట్, కాస్మొటిక్ ఛార్జీలు పెంచినందుకు ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెండవ విడత ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్‌ను ఈనెల 14న మంజూరు చేయనున్నట్లు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెల్లడించారు. అదే రోజున 15వేల మందితో కార్యక్రమం చేపట్టనున్నట్లు సీఎం తెలిపారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీల కోసం ప్రతీ నియోజకవర్గంలో 20 నుంచి 25 ఎకరాల్లో నిర్మిస్తున్న యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ పనులను వచ్చే విద్యా సంవత్సరంలోగా పూర్తి చేయాలని ప్రభుత్వం భావిస్తోందన్నారు. సామాజిక న్యాయం అందించేందుకు ప్రభుత్వం కులగణన సర్వే చేస్తోందని సీఎం చెప్పారు. రాష్ట్రంలో 21వేల మంది టీచర్లకు పదోన్నతులు కల్పించడంతో పాటు.. 11,062 ఉపాధ్యాయ పోస్టులు భర్తీ చేసినట్లు తెలిపారు. చదువుతో పాటు నైపుణ్యం ఉంటేనే ఉద్యోగాలు లభిస్తాయని, అందుకే విద్యార్థులు, నిరుద్యోగుల కోసం యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ ఏర్పాటు చేసినట్లు సీఎం వివరించారు. టాటా ఇనిస్టిట్యూట్ సహకారంతో ఐటీఐలను ఏటీసీలుగా (మిగతా 2వ పేజీలో)





# కులగణన సర్వే దేశానికే రోల్ మోడల్

### గవర్నర్ జిష్ణుదేవ్ వర్మతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి భేటీ

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా బుధవారం నుండి ప్రారంభమైన సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కులసర్వే తీరును గవర్నర్ జిష్ణు దేవ్ వర్మనుకు ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి వివరించారు. ప్రస్తుతం చేపట్టిన ఈ సర్వే ప్రక్రియకు సంబంధించిన పూర్తి స్థాయి వివరాలను గవర్నర్‌కు ముఖ్యమంత్రి తెలిపారు. ప్రభుత్వం చేపట్టిన సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కులసర్వే విషయంలో దేశానికి తెలంగాణ రోల్ మోడల్ గా నిలవనుందని సీఎం రేవంత్ గవర్నర్ జిష్ణుదేవ్ వర్మకు చెప్పారు.

(ప్రజాభూమి ప్రతినిధి) హైదరాబాద్:

2025 చేపట్టే దేశవ్యాప్త జనగణలో తెలంగాణ సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల సర్వేను పరిగణలోకి తీసుకునే అంశాన్ని కేంద్రం దృష్టికి తీసుకెళ్లాలని ముఖ్యమంత్రి గవర్నర్‌ను కోరారు. ఈ సందర్భంగా తన సోదరుడి కుమార్తె వివాహానికి గవర్నర్‌ను ముఖ్యమంత్రి ఆహ్వానించారు. బుధవారం రాజ్‌భవన్‌లో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి, రెవెన్యూ, హౌసింగ్, ఇన్ఫర్మేషన్ పబ్లిక్ రిలేషన్స్ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, సీఎం సలహాదారుడు (మిగతా 2వ పేజీలో)



2

## కోర్టు తీర్పులను విమర్శించే హక్కు మీడియాకుంది



6

## ఐటీ స్టాక్స్‌లో కొనుగోళ్లు.. దూసుకెళ్లిన సూచీలు



4

## అమెరికా అధ్యక్షునిగా డొనాల్డ్ ట్రంప్!

అధ్యక్ష ఎన్నికల్లో మొత్తం 538 ఎలక్టోరల్ ఓట్లలో మెజారిటీ



# భారీ కుంభకోణానికి సర్కార్ కుట్ర

### 1100 కోట్ల పనులను 5500 కోట్లకు ఎలా పెంచారు?

### ప్రభుత్వాన్ని నిలదీసిన కేటీఆర్

(ప్రజాభూమి ప్రతినిధి) హైదరాబాద్:

కాళేశ్వరం నీళ్లను గండి పేటలో కలిపి మూసీలోకి పంపిస్తారట.. దీనికోసం రూ. 5,500 కోట్లు ఖర్చు చేస్తారట.. ఇది మరొక భారీ కుంభకోణమని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ ఆరోపించారు. బుధవారం హైదరాబాద్‌లోని పార్టీ కార్యాలయం తెలంగాణ భవన్‌లో కేటీఆర్ మీడియా సమావేశం (మిగతా 2వ పేజీలో)

# వనరుల సమీకరణపై దృష్టి సారించాలి

### నిర్దేశిత ఆదాయ లక్ష్య సాధనకు చేరాలి

### ఇసుక సమీకరణ సమావేశంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క

### నసమృద్ధిగా ప్రజలకు అందుబాటులోఉంచాలి

(ప్రజాభూమి ప్రతినిధి) హైదరాబాద్:

ప్రజలపై భారం మోపకుండా వనరుల సమీకరణ పై అన్ని శాఖల అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు సూచించారు. బుధవారం ప్రజాభవన్ లో రెవిన్యూ మొబిల్కెజేషన్ పై కమర్షియల్ టాక్స్, ట్రాన్స్పోర్ట్, స్టాంప్స్ (మిగతా 2వ పేజీలో)





బోర్డర్ గవాస్కర్ ట్రోఫీకి

## భారత్ ముందున్న అతిపెద్ద సవాలు అదే

### రికీ పాంటింగ్

8



# ఆస్ట్రేలియాలో ఏపీ-తెలంగాణ స్పీకర్ల భేటీ

ఆస్ట్రేలియా, నవంబర్ 6 : ఆస్ట్రేలియాలోని సిడ్నీలో జరుగుతున్న 67వ కామన్వెల్త్ పార్లమెంటరీ అసోసియేషన్ కాన్ఫరెన్స్ సందర్భంగా తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల శాసన బృందం భేటీ అయ్యారు.

బుధవారం ప్రధాన వేదిక ఇంటర్నేషనల్ కన్వెన్షన్ సెంటర్, సిడ్నీలో కలుసుకున్న తెలంగాణ రాష్ట్ర శాసన సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్, శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, డిప్యూటీ చైర్మన్ బండా ప్రకాష్ ముదిరాజ్, లేజిస్లేచర్ సెక్రటరీ డా. వి నరసింహా చార్యులు ఉన్నారు. అలాగే ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసన సభాపతి చింతకాయల అయ్యన్నపాత్రుడు , శాసన మండలి చైర్మన్ కోయ మోషన్ రాజు, సెక్రటరీ జనరల్ సూర్యదేవర (మిగతా 2వ పేజీలో)



# సీఎం మాటలు కోటలు దాటుతున్నాయి

# చేతలు గడప దాటడం లేదు

### మాజీ మంత్రి హరీష్ రావు

(ప్రజాభూమి ప్రతినిధి) సిద్దిపేట:

సీఎం రేవంత్ రెడ్డి మాటలు కోటలు దాటుతున్నాయి.. కానీ చేతలు గడప దాటడం లేదు అని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు విమర్శించారు. 91 లక్షల మెట్రిక్ టన్నుల వడ్లు కొంటామని (మిగతా 2వ పేజీలో)



## సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేపై

# అపోహలు వద్దు

### మంత్రి పొన్నం ప్రభాకర్

2

# మలేషియా తెలంగాణ అసోసియేషన్

### దశాబ్ది ఉత్సవాలకు కేటీర్

(ప్రజాభూమి ప్రతినిధి) హైదరాబాద్:

మలేషియా తెలంగాణ అసోసియేషన్ దశాబ్ది ఉత్సవాలకు హాజరుకానున్న బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, పార్టీ ప్రతినిధుల బృందం. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడిన తొలినాళ్లలో మలేషియా లోని తెలంగాణ ప్రజలు మలేషియా తెలంగాణ అసోసియేషన్‌ను తెలంగాణ తొలి ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ప్రారంభించారు.



అసోసియేషన్ పది సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ఈనెల 9వ తేదీన జరిగే దశాబ్ది ఉత్సవాలకు బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీ కేటీఆర్ గారిని ముఖ్య అతిథిగా హాజరుకావాలని అసోసియేషన్ అధ్యక్షుడు ఎస్.తిరుపతి గారు ఆహ్వానించారు.

ఈనెల 9వ తేదీన జరిగే మలేషియా తెలంగాణ అసోసియేషన్ దశాబ్ది ఉత్సవాలకు కేటీఆర్, మాజీ మంత్రి, ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీష్ రెడ్డి, ఎమ్మెల్సీ గోరేటి వెంకన్న, మాజీ ఎమ్మెల్యేలు డా. గాదరి కిశోర్ కుమార్, బాల్క సుమన్, పార్టీ ప్రతినిధులు హాజరుకానున్నారు.

ప్రజాభూమి

# వనరుల సమీకరణపై దృష్టి సారించాలి

(మొదటి పేజీ తరువాయి)



అండ్ రెవెన్యూ, టీజీ ఎండిసి, ఎక్సైజ్, తదితర శాఖలో ఉన్నతాధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయ న మాట్లాడుతూ శాఖల వారీగా నిర్దేశించుకున్న ఆదాయ లక్ష్య సాధనలో ప్రతి నెల పురోగతి సాధిం చాలన్నారు. శాఖల వారీగా సాధించిన పురోగతి వివరాలు, రెవిన్యూ మొబిలైజేషన్ కొరకు శాఖల వారీగా రూపొందించిన ప్రణాళికలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా డిప్యూటీ సీఎంకు అధికారులు వివరించారు. ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం మాట్లాడుతూ ప్రభుత్వ ఆదాయానికి గండి కొట్టే పన్ను ఎగవేతదారుల పట్ల అప్రమత్తంగా ఉండాలని అధికారులను ఆదేశించారు. సిమెంట్, స్టీల్, స్క్రాప్ ట్రేడర్స్ ప్రభుత్వానికి చెల్లించాల్సిన పన్నుల విషయంలో స్పెషల్ డ్రైవ్ నిర్వహించాలని సూచించారు. జాతీయ రహదారులపై ఏర్పాటు చేసినటువంటి ఆటోమేటిక్ నెంబర్ ప్లేట్ రీడర్స్ ను రాష్ట్ర రహదారులపై కూడా ఏర్పాటు చేయడం వల్ల లీకేజీ లను అరికట్టి ఆదాయం పెంచడానికి దోహదపడుతుందని అధికారులకు చెప్పారు. రాష్ట్రంలో పలు చోట్ల ఉన్న ఐరన్ మైనింగ్స్ ను టీజీ ఎండిసికి రిజర్వ్ చేయాలని కేంద్రానికి పంపిన ప్రతిపాదనలపై ఫాలో అప్ చేయాలని భూగర్భ గనుల శాఖ కార్యదర్శి సురేంద్రమోహన్ కు సూచించారు. ప్రతి మండల కేంద్రంలో ఇసుక మార్కెట్ యార్డులు ఏర్పాటు చేసి సమృద్ధిగా అందుబాటులో ఉంచడానికి కావలసిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రభుత్వం నిర్ణయించిన ధర, ట్రాన్స్పోర్ట్ చార్జీలు కలుపుకొని దళారుల బెడద లేకుండా నేరుగా ఇండ్లు నిర్మాణం చేసుకునే వారికి ఇసుకను సరఫరా చేయడం వల్ల ప్రజలకు ఆర్థికంగా మేలు చేసిన వారమవుతామని, ఆ దిశగా చర్యలు తీసుకోవాలని అధికారులను నిర్దేశించారు. ఈ సమావేశంలో ఆర్థిక శాఖ ముఖ్య కార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానియా,హౌరెవెన్యూ వాణిజ్య పనుల శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ సయ్యద్ అలీ ముర్తుజా రిజ్వీ, భూగర్భ గనుల శాఖ సెక్రెటరీ సురేంద్ర మోహన్, ఎక్సైజ్ శాఖ కమిషనర్ శ్రీధర్ స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ శాఖ కమిషనర్ బుద్ధ ప్రకాష్ పాల్గొన్నారు.




# కాలువల నిర్మాణం కోసం రైతులు సహకరించాలి..

- మండలంలో కెనాల్ నిర్మాణం కోసం 230ఎకరాలు సర్వే..
- గ్రామసభల్లో కరీంనగర్ ఆర్డీవో కే మహేశ్వర్ వెల్లడి...
- బొమ్మనపల్లి,ఉల్లంపల్లి, కొండాపూర్ గ్రామాల్లో గ్రామసభలు

**ప్రజాభూమి ప్రతినిధి, చిగురుమామిడి:**

గౌరవెల్లి ప్రాజెక్టు నిర్మాణంలో భాగంగా తీస్తున్న కాలువల నిర్మాణం కోసం రైతులు సహకరించాలని కరీంనగర్ ఆర్డిఓ కే మహేశ్వర్ కోరారు.కెనాల్ భూసేకరణ నోటిఫికేషన్ పై బుధవారం చిగురుమామిడి మండలంలోని బొమ్మనపల్లి, ఉల్లంపల్లి,కొండాపూర్ గ్రామాల్లో ఆర్డిఓ కే మహేశ్వర్ అధ్యక్షతన గ్రామసభ నిర్వహించారు.ఈ సందర్భంగా చిగురుమామిడి మండలంలో కాలువల నిర్మాణం కోసం దాదాపు 230ఎకరాల భూమిని సర్వే చేసినట్లు పేర్కొన్నారు.డి 4ఉపకాలవల నిర్మాణంలో భాగంగా బొమ్మనపల్లి గ్రామంలో 31మంది రైతులకు చెందిన 8ఎకరాల 24గుంటలు భూమి,ఉల్లంపల్లి గ్రామంలో 11మందికి చెందిన 4ఎకరాల 15గుంటలు భూమి,కొండాపూర్ గ్రామంలో 10రైతుల నుండి 3ఎకరాల 7గుంటల భూములను కాలువల కోసం సర్వే చేసినట్లు ఆర్డీవో పేర్కొన్నారు.కాలువల నిర్మాణం కోసం రైతులు సహకరిస్తే యుద్ధ ప్రాతిపదికన గౌరవెల్లి ప్రాజెక్టు పూర్తి చేసి రైతులకు సాగునీరు అందించేందుకు అధికారులు పూర్తి చర్యలు తీసుకుంటున్నారని ఆర్డిఓ రైతులకు తెలిపారు.ప్రభుత్వ లక్ష్యానికి అనుగుణంగా అధికారులు నిరంతరం పనిచేస్తున్నారని ఆర్డీవో గుర్తు చేశారు.కాలువల నిర్మాణంలో భాగంగా సేకరించిన భూముల్లో ఎవరికైనా ఏమైనా ఇబ్బందులు,సమస్యలు, సందేహాలు,తప్పులు ఉన్నట్లయితే ఉంటే కరీంనగర్ ఆర్డిఓ కార్యాలయంలో లిఖితపూర్వకంగా ఇస్తే సరిచేస్తామని రైతులు ఎవరు ఆందోళన పడవలసిన అవసరం లేదన్నారు.ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ ఈఈ రాములు,స్పెషల్ ఆఫీసర్ సువిశాల,ఆర్ ఐ అరుణ్,గ్రామ పంచాయతీ కార్యదర్శి జ్యోతి,తదితరులు పాల్గొన్నారు.



# బదిలీపై వెళ్లిన పిడి విష్ణువర్ధన్‌కు ఘన సన్మానం

**11సంవత్సరాలుగా పాఠశాలలో సేవలు..**

**ప్రజాభూమి ప్రతినిధి, సైదాపూర్:**

కరీంనగర్ జిల్లా సైదాపూర్ మండలం సోమవారం మోడల్ స్కూల్ లో ఫిజికల్ డైరెక్టర్గా పనిచేసిన ఉయ్యాల విష్ణువర్ధన్ మానకొండూరుకు బదిలీపై వెళ్లగా బుధవారం మోడల్ స్కూల్ లో శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ విష్ణువర్ధన్ గత 11సంవత్సరాలుగా ఫిజికల్ డైరెక్టర్గా పాఠశాలలో పనిచేసే తమ అమూల్యమైన సేవలు అందించారని చెప్పారు.ఈ కార్యక్రమంలో తాజా మాజీ సర్పంచ్ పైడిమల్ల సుశీల తిరుపతి గౌడ్, మాజీ ఉపసర్పంచ్ శ్రీనివాస్,మాజీ ఎస్ఎంసి చైర్మన్ అనగోని రమేష్,మోహన్ రావు, పాకాల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో సహకార వ్యవస్థ మరింత భలోపేతం కావాలి

**రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్,సహకార మంత్రితో సంస్థ డైరెక్టర్ మర్యాద పూర్వక భేటీ..**

**ప్రజాభూమి ప్రతినిధి, హైదరాబాద్ :**



ఇన్స్టిట్యూట్ ఆఫ్ కోఆపరేటివ్ మేనేజ్‌మెంట్జ,భారత ప్రభుత్వ సంస్థ డైరెక్టర్ డాక్టర్ గణేశన్ బుధవారం మంత్రి తుమ్మల నాగేశ్వరరావుతో సమావేశమై సంస్థ శిక్షణా కార్యక్రమాల గురించి చర్చించారు.ఐసీఏమ్ చేస్తున్న కృషికి మంత్రి ప్రశంసలు వ్యక్తం చేశారు.కేంద్ర సహకార శాఖ సూచనలు మేరకు జిల్లా స్థాయిలో సహకార సంఘాలను బలోపేతం చేసే దిశ గా శిక్షణ కార్యక్రమాలను విస్తరించాలని సూచించారు.ఈ సమావేశంలో రాష్ట్రంలోని అగ్రికల్చర్ మార్కెటింగ్ కమిటీల సామర్థ్యాన్ని పెంపొందించే లక్ష్యంతో ప్రత్యేక శిక్షణ మాడ్యూళ్లను అభివృద్ధి చేయాలని మంత్రి సిఫార్సు చేశారని డాక్టర్ యస్.ఎల్.ఎన్.టి శ్రీనివాస్ పేర్కొన్నారు.నూతన శిక్షణ కార్యక్రమాల నిర్వహణలో డాక్టర్ గణేషన్ ను,డాక్టర్ శ్రీనివాస్ ను రాష్ట్ర మంత్రి ప్రత్యేకంగా అభినందించారు.

# సమగ్ర కుటుంబ సర్వేపై ఎలాంటి అపోహలు వద్దు

(మొదటి పేజీ తరువాయి)



హైదరాబాద్, నవంబర్ 06 : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టా త్మకంగా నవంబర్ 6 నుండి 30 వరకు చేపట్టిన సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే దేశానికి ఆదర్శంగా నిలుస్తుంద ని, ఈ సర్వే పై ప్రజలు ఎలాంటి అపోహలు పెట్టుకోవద్దని రాష్ట్ర బీసీ సంక్షేమం, రవాణా శాఖ మరియు హైదరాబాద్ జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. సామా జిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల సర్వేను బుధ వారం జీహెచ్ఎంసీ ప్రధాన కార్యాలయంలో మంత్రి పొన్నం ప్రభాకర్ మేయర్ గద్వాల్ విజయలక్ష్మి, హైదరాబా ద్ జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, డిప్యూటీ మేయర్‌లతో కలిసి లాంఛనంగా ప్రారంభించారు.

ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాల్లో నేటి నుండి సమగ్ర ఇంటి ంటి కుటుంబ సర్వే ప్రారంభమైందని తెలిపారు. సర్వే నిర్వహణకు 150 కోట్ల రూపాయలు రిలీజ్ చేస్తూ జీవో విడుదల చేశామని, ప్రభుత్వం సర్వేకి అన్ని ఏర్పాట్లు సిద్ధం చేస్తూ ఉత్తర్వులు జారీ చేయడం జరిగిందని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా నేటి నుండి 30 వ తేదీ వరకు సర్వే జరుగుతుందని, ముందుగా ఎన్యుమరేటర్ బ్లాక్‌గా గుర్తిం చిన మ్యాప్ ప్రకారంగా ఇళ్లను సర్వే చేసి స్టికర్ వేసి ఇంటి యజమానులకు సమగ్ర కుటుంబ సర్వే పై సమాచారం ఇచ్చి, 9వ తేదీ నుండి ఇంటింటి కుటుంబ సమగ్ర వివరా లు సేకరించడం జరుగుతుందని తెలిపారు. సర్వే పై ఎప్పటికప్పుడు సమీక్షిస్తామని పేర్కొన్నారు. తెలంగాణ వ్యాప్తంగా ఒక కోటి 17 లక్షల 44 వేల ఇండ్లు సర్వే చేయడానికి 88 వేల ఎన్యూమరేటర్లను నియమించడం జరిగిందని తెలిపారు. ఒక్కో ఎన్యూమరేటర్‌కు 150 ఇండ్లు కేటాయించారని, కుటుంబానికి సంబంధించిన అన్ని రకాల సమాచారం తీసుకోవడం జరుగుతుందన్నా రు. ప్రజలు ఎలాంటి అపోహలకు గురి కావద్దని, ప్రజల సామాజిక, ఆర్థిక, విద్య, ఉద్యోగ, రాజకీయ స్థితిగతులు తెలుసుకునే ప్రయత్నమే ఈ సర్వే అన్నారు. ప్రభుత్వం తీసుకుంటున్న సమాచారంతో భవిష్యత్ లో అర్హులైన లబ్ధిదారులకు ప్రభుత్వ పథకాల ప్రయోజనం కలుగుతుం దన్నారు.ఈ సర్వేతో ఎవరికీ అన్యాయం జరగదని, ఇబ్బం దులు కలగవని,ఈ సర్వే భవిష్యత్తులో అందరికీ న్యాయం జరిగే విధంగా దోహదపడుతుందన్నారు.ఈ సర్వేతో తెలం గాణ రాష్ట్రం దేశానికే దిక్సూచి కాబోతుందన్నారు. సుహృ ద్భావ వాతావరణంలో సర్వే జరగాలని, అందుకు తెలంగా ణ యావత్ సమాజం, స్వచ్ఛంద సంస్థలు, అన్ని కుల సంఘాలు, ప్రతి పక్ష నాయకులు సహృదయంతో భాగస్వా ములు కావాలని మంత్రి కోరారు. భ్రమ పెట్టి, భయపెట్టే విధంగా ప్రవర్తించకూడదని, అవసరమైన సలహాలు సూచ నలు ఇవ్వాలని ప్రతిపక్షాలకు మంత్రి విజ్ఞప్తి చేశారు. సర్వే కు ఆటంకాలు కల్పిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రభుత్వం చేపడుతున్న ఈ కార్యక్రమానికి తెలంగాణ సమాజంలోని అన్ని వర్గాల వారు సహకరించా లని కోరారు.సమాచార సేకరణ అధికారికి పూర్తిగా సహ కరించి సమగ్ర సమాచారాన్ని అందించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. గ్రేటర్ హైదరాబాద్‌లోని 29,58,277 ఇండ్ల సర్వేకు 20,920 మంది ఎన్యూమరేటర్లను, 1728 మంది సూపర్ వైజర్లను నియమించినట్లు తెలిపారు. సర్వేసమయంలో ఎన్యూమరేటర్లు ప్రజల అనుమానాలను నివృత్తి చేయాలని సూచించారు. హైదరాబాద్ జంటనగరా ల ప్రజలందరూ పూర్తి సమాచారాన్ని ఇవ్వాలని మంత్రి విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో జీహెచ్ఎంసి మేయర్ గద్వాల్ విజయలక్ష్మి, డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత శోభన్ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

# కులగణన సర్వే దేశానికే రోల్ మోడల్

(మొదటి పేజీ తరువాయి)



వేం నరేంధర్ రెడ్డి, సలహాదారుడు యం.డి. షబ్బీర్ అలీ, మహబూబాబాద్ పార్లమెంటు సభ్యులు బలరాం నాయక్, భువనగిరి పార్లమెంటు సభ్యులు సిహెచ్. కిరణ్ కుమార్ రెడ్డి, రాష్ట్ర డెయిరీ డెవలప్మెంట్ ఛైర్మన్ గుత్తా అమిత్ రెడ్డి, తదితరులు గవర్నర్ జిష్ణు దేవ్ వర్మను మర్యాద పూర్వకంగా కలిసిన వారిలో ఉన్నారు.

# సీఎం మాటలు కోటలు దాటుతున్నాయి

(మొదటి పేజీ తరువాయి)



చెప్పి, సకాలంలో ఐకేపీ కేంద్రాలు ఏర్పాటు చేయకపోవడం వల్ల రైతుల వడ్లు దళారుల పాలయ్యాయి. ఇది రైతు ప్రభుత్వం కాదు, రాబందు ప్రభుత్వం అని హరీశ్‌రావు ధ్వజమెత్తారు. సిద్దిపేట రూరల్ మండలం రాఘవపూర్ గ్రామంలోని వడ్ల కొనుగోలు కేంద్రాన్ని మాజీ మంత్రి హరీశ్ రావు బుధవారం సందర్శించారు. రైతులతో మాట్లాడి వడ్ల కొనుగోలు ప్రక్రియపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. రాఘవపూర్ గ్రామంలో 4-5 వేల క్వింటాళ్ల వడ్లు ఇప్పటికే స్థానిక రైస్ మిల్లులకు, మధ్య దళారులకు అమ్ముకున్న పరిస్థితి ఏర్పడిరదన్నారు. అబ్బుల దేవయ్య అనే రైతు 92 క్వింటాళ్ల వడ్లు కల్లంలో పోసి నెల రోజులు ఎదురు చూసి రూ. 1900కు అమ్ముకున్నాడు. అంటే క్వింటాల్‌కి రూ. 420 నష్టం. కాంగ్రెస్ ఇస్తానన్నా బోనస్‌తో కలిపితే రూ. 81,000 ఈ ప్రభుత్వం యొక్క చేతగానితనం వల్ల నష్టం జరిగింది. వానాకాలం, యాసంగి పంటలకు గాను ప్రభుత్వం రైతులకు బాకీపడ్డ రైతు బంధు 7500, 7500 మొత్తం 15 వేలు వెంటనే విడుదల చెయ్యాలని డిమాండ్ చేస్తున్నం. రుణమాఫీ పైన నీ ఒట్లకు మొక్కాలే. రేవంత్ రెడ్డి గవర్నమెంట్ లో రెండే మంచిగా ఉంటాయి ఒకటి ఒట్లు రెండు తిట్లు. పంద్రాగష్టు వరకు రుణమాఫీ చేస్తా అని కనిపించిన ప్రతి దేవుని మీద ఒట్టు పెట్టిండు, ఓట్లు డబ్బాలు వేసుకున్నాక మోసం చేసాడని హరీశ్‌రావు మండిపడ్డారు.

# భారీ కుంభకోణానికి సర్కార్ కుట్ర

(మొదటి పేజీ తరువాయి)



నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొండ పోచమ్మ సాగర్ నుంచి గోదావరి నీళ్లను హైదరాబాద్ తెచ్చేందుకు రూ. 11 వందల కోట్ల ఖర్చుతో అన్ని సిద్ధం చేశామని తెలిపారు. కానీ పెద్ద ఎత్తున కుంభకోణం చేసేందుకే దీన్ని రూ. 5,500 కోట్లకు పెంచారని ఆరోపించారు. ఈ ప్రాజెక్ట్‌ను కూడా ఈస్ట్ ఇండియా కంపెనీ అన్న మేఘా సంస్థకే ఇవ్వటానికి అన్ని ఒప్పందాలు కుదుర్చుకున్నారన్నారు. ఐఏఎస్ అధికారులు, ఇంజనీర్లు రేవంత్ రెడ్డి చెప్పినట్లు సంతకం పెడితే తాము అధికారంలోకి వచ్చాక విచారణ తప్పదని, వాళ్ల ఉద్యోగాలు ఊడటం ఖాయమని హెచ్చరించారు. ఎక్కడ బిడ్ లు చేస్తున్నారో ఆ సంస్థ పేరు కూడా తమకు తెలుసన్నారు. ఆరు గ్యారంటీలకు, హామీలు అమలు చేసేందుకు, ఉద్యోగులకు డీఏ ఇచ్చేందుకు కూడా పైసలు లేవని రేవంత్ రెడ్డి అన్నారని, కానీ మూసీ ప్రాజెక్ట్ కోసం మాత్రం ఆగమేఘాల మీద పనులు చేసే కుట్ర చేస్తున్నారని విమర్శించారు. దాన్ని కూడా ఈస్ట్ ఇండియా కంపెనీ అయిన మేఘాకే ఇవ్వటానికి అన్ని సిద్ధం చేసుకున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పటికే మన వద్ద నుంచి మహారాష్ట్రకు మూటలు పోయాయని, ఢిల్లీకి కూడా ఈ కంపెనీ ద్వారా మూటలు పంపిస్తారని ఆరోపించారు. రేవంత్ రెడ్డికి చిత్తశుద్ధి ఉంటే వెంటనే ఈస్ట్ ఇండియా కంపెనీ అని నువ్వు అన్న మేఘా సంస్థ పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ మొత్తం కుంభకోణాలను ముందే ప్రజలకు వివరిస్తున్నానని అన్నారు.మీరెందుకు ఈ దోపిడీలు చేస్తున్నారో మాకు తెలుసన్నారు. కేబినెట్‌లో కూర్చున్న మంత్రి పొంగులేటికి సంబంధించిన కంపెనీకి ఈ పనులు అప్పగిస్తారా అని ప్రశ్నించారు. ఆఫీస్ ఆఫ్ ప్రాఫిట్ అనే నిబంధన ఉందన్న విషయమన్న తెలుసా అని నిలదీశారు. సీఎం రేవంత్ రెడ్డికి సహాయ మంత్రి అయిన బండి సంజయ్ ఎందుకు దీని మీద మాట్లాడటం లేదని ప్రశ్నించారు. మోదీ ఇతర రాష్ట్రాల్లో తెలంగాణ గురించి మాట్లాడతాడు కానీ, ఇక్కడ ఎలాంటి చర్యలు ఉండవని విమర్శించారు. రేవంత్ రెడ్డి బావమరిదికి అమృత్ టెండర్లు, మేఘా, రాఘవ సంస్థలకు ప్రాజెక్టులను పంచుతున్నారని కేటీఆర్ విమర్శించారు. ఈ దేశంలో చట్టాలున్నాయా? ఇంత బహిరంగంగా దోపిడీ చేస్తుంటే ఈడీలు విజిలెన్స్ లు ఏం చేస్తున్నాయని ప్రశ్నించారు. బీఆర్ఎస్ మీదికి మాత్రమే ఈడీ, విజిలెన్స్ అంటూ వస్తారా అని నిలదీశారు. కోహినూర్ హెటల్ లో అదానీ కాళ్లు మొక్కి ఏం కాకుండా పొంగులేటి బతిమిలాడుకున్నాడని వ్యాఖ్యానించారు. అమృత్ టెండర్లను సీఎం తన బావమరిదికి ఇచ్చిన విషయంలో కేంద్రం సంస్థలు ఎందుకు విచారణ జరపటం లేదనీ, సీవీసీ ఏం చేస్తోందని ప్రశ్నించారు. మేఘా సంస్థ చేసిన పనికి దేశమంతా బ్లాక్ లిస్ట్ లో పెట్టాలని అన్నారు. అరెస్ట్ అవుతారంటూ పొంగులేటి అందరి జాతకాలు చెబుతున్నాడు, నువ్వు ఎప్పుడు జైలుకు వెళ్తావో చూసుకో అని కేటీఆర్ సెటైర్ వేశారు.

# సమగ్ర కుటుంబ సర్వేకై వచ్చే అధికారులకు ప్రజలు సహకరించాలి..

**చిగురుమామిడి ప్రభుత్వాసుపత్రిని ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ పమేలా సత్పత్తి..**

**ప్రజాభూమి ప్రతినిధి,చిగురుమామిడి :**



సమగ్ర కుటుంబ సర్వేకై ఇండ్లకు వచ్చే ఎన్యుమరేటర్లకు ప్రజలు సహకరించాలని కరీంనగర్ జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి కోరారు.బుధవారం కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండల కేంద్రంతో పాటు రేకొండ గ్రామంలోని పలు ఇళ్లకు స్టిక్కరింగ్ అంటించే ప్రక్రియను కలెక్టర్,అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్ (స్థానిక సంస్థలు), ట్రైనీ కలెక్టర్ అజయ్ యాదవ్ పరిశీలించారు.చిగురుమామిడి మండలం రేకొండ గ్రామపంచాయతీ పరిధిలోని పెద్దమ్మపల్లి గ్రామంలోని 13వ వార్డులో,చిగురుమామిడి మండల కేంద్రంలోని 10వ వార్డులో ఇళ్లకు స్టిక్కరింగ్ అంటించే ప్రక్రియను పరిశీలించారు.అనంతరం చిగురుమామిడి ప్రభుత్వాసుపత్రిని కలెక్టర్ ఆకస్మిక తనిఖీ చేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ సిబ్బందికి పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఇంటింటి సర్వే సందర్భంగా సేకరించిన వివరాలను గోప్యంగా ఉంచడం జరుగుతుందని, ఎవరికీ సమాచారాన్ని వెల్లడి చేయడం జరగదని ,అందువల్ల ప్రజలు వివరాలు ఇచ్చే విషయంలో ఆందోళన చెందాల్సిన అవసరం లేదని స్పష్టం చేశారు.సర్వే కోసం వచ్చిన ఎన్యుమరేటర్లకు సరైన సమాచారాన్ని ఇచ్చి సహకరించాల్సిందిగా కోరారు.రాష్ట్ర ప్రభుత్వం సామాజిక ,ఆర్థిక, విద్య ,ఉపాధి, రాజకీయ ,కుల సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేకు చాలా ప్రాధాన్యత ఇస్తున్నదని,అందువలన తప్పు సమాచారం ఇవ్వకుండా సరైన సమాచారాన్ని ఇస్తే భవిష్యత్తులో ఈ సమాచారం ఉపయోగపడేందుకు అవకాశం ఉంటుందని తెలిపారు.ఇంటింటి సర్వే కార్యక్రమంలో భాగంగా జిల్లా వ్యాప్తంగా ఎన్యుమరేటర్లు, సూపర్వైజర్లకు శిక్షణ ఇవ్వడం జరిగిందని చెప్పారు. ఈ కార్యక్రమంలో చిగురుమామిడి ఎంపీడీవో మధుసూదన్,ఆర్ఐ సంతోష్, కార్యదర్శులు అజయ్ కుమార్, రమేష్, ఇతర సిబ్బంది పాల్గొన్నారు

ప్రజాభూమి



## నిరుపేద కుటుంబానికి భరోసాగా తుమ్మనపల్లి

ప్రజా భూమి ప్రతినిధి తిమ్మాపూర్

తిమ్మాపూర్ మండలం నేదునూర్ గ్రామంలో గ్రామ పంచాయతీ పంప్ ఆపరేటర్ గా పనిచేస్తున్న ఎల్లందుల భూమయ్య గత కొంత కాలంగా ఊపిరి తిత్తుల వ్యాధి అనారోగ్య సమస్యతో బాధపడుతూ ఆర్థిక ఇబ్బందులతో ఆసుపత్రిలో వైద్యం చేసుకునే పరిస్థితి లేక ఇంట్లోనే వెంటిలేటర్ ద్వారా ఆక్సిజన్ తీసుకుంటున్నాడు వారి పరిస్థితి చూసిన అదే గ్రామానికి చెందిన మండల కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షుడు రెడ్డిగాని రాజు

నుస్తులాపూర్ మాజీ సర్పంచ్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు తుమ్మన పల్లి శ్రీనివాస్ రావు కి తెలుపడం తో ఆయన స్పందించి బుధవారం రోజు ఆ నిరుపేద కుటుంబాన్ని పరామర్శించి వెంటనే 5000 రూపాయలు ఆర్థిక సాయం చేసి నేను ఉన్నానని భరోసా ఇచ్చారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి మామిడి అనిల్ కుమార్. నాయకులు లక్ష్మణ్ రావు,మొగిలి,నీలం జగన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.


VEMULA SRINIVASULU, LLM., MBA., O.S.D. TO CHIEF MINISTER GOVERNMENT OF TELANGANA

CHIEF MINISTER'S OFFICE

Lr. No.11599/CMRF-LOC-2024, Dated:06-11-2024

To
The Director,
M/s Nizams Institute Of Medical Sciences, Punjagutta, Hyderabad-82(R).

Sir,

Sub:- CMRF-Sanction of LOC Under CMRF to M/s Nizams Institute Of Medical Sciences, Punjagutta, Hyderabad-82(R) towards treatment of individuals-Reg.

Ref:- 1. Letter from the Sri Srinivas Aadi, Hon'ble Vemulawada - Govt WHIP dt:05-11-2024

The Hon'ble Chief Minister desires that the treatment of Smt. G. Manjula, C/O Sri. G. Rajaiah, H.No:4-52, Hanumanjipet, Vemulawada, Rajanna Siricilla Dist. 500009 to be extended as the Hon'ble Chief Minister has assured for sanction of an amount of Rs.2,50,000 (Rupees Two Lakh Fifty Thousand Only) to undergo Sensory Gangl...

Necessary action may please be taken for providing treatment to the

## ఎల్ ఓ సి మంజూరు చేపించిన ప్రభుత్వ విప్

ప్రజాభూమి ప్రతినిధి:

వేములవాడ రూరల్ హన్మజిపేట గ్రామానికి చెందిన జి.మంజుల అనారోగ్య సమస్యల వలన అత్యవసర చికిత్స అవసరం ఉన్నదని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ గారికి తెలియజేయగానే తక్షణమే స్పందించి నిమ్స్ ఆసుపత్రిలోని వైద్య సిబ్బందితో చర్చలు జరిపి ప్రత్యేకమైన చికిత్స అందించవలసిందిగా ఆదేశిస్తూ మరియు ప్రభుత్వం నుండి ఆర్థిక సహాయంగా వెంటనే వైద్య ఖర్చులకు 2,50,000/- రూపాయలు మంజూరు చేపించారులి..అత్యవసర ఆరోగ్య చికిత్స నిమిత్తం ఎల్ఓసి మంజూరు చేయించిన ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ గారికి వారి కుటుంబ సభ్యులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు



## ఘనంగా లక్ష్మీనారాయణ దేవస్థానంలో అన్నకూట్

ప్రజాభూమి ప్రతినిధి, సికింద్రాబాద్ :

సికింద్రాబాద్ జనరల్ బజార్ లో గల అతి పురాతన దేవస్థానమైన శ్రీ లక్ష్మీ నారాయణ స్వామి దేవస్థానంలో బుధవారం అన్నకూట్ కార్యక్రమం నిర్వహించారు. ప్రతి సంవత్సరం కార్తీకమాసం శుద్ధ పంచమి నాడు దేవస్థానం వారు స్వామి వారికి ఈ అన్నకూట్ నిర్వహిస్తుంటారు. అన్న కూట్ కార్యక్రమంలో భాగంగా పోటు (వంటశాల)లో వండిన పులిహోర, లడ్డు, బూందీ, దద్దోజనం, క్షీరాన్నం, కదంబం తదితర నైవేద్యాలను పూర్తిగా స్వామివారి ముందు ఉంచి ప్రత్యేక పూజలు నిర్వహించి వాటిని భక్తులకు శాత్తుమురై గోష్టి ( సహ పంక్తి ) లో ప్రసాద వితరణ చేశారు. ఈ అన్నకూట్ కార్యక్రమానికి సికింద్రాబాద్ నుండే కాకుండా చుట్టుపక్కల ప్రాంతాల నుండి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఆలయ అనువంశిక ధర్మకర్తల సహకారంతో అన్ని ఏర్పాట్లను చేశామని ఆలయ కార్యనిర్వహణాధికారి కొమ్మాలు అన్నారు. ఈ సందర్భంగా ఆలయ అనువంశిక ధర్మకర్తలు గుమిడెల్లి శ్రీనివాస్, గుమిడెల్లి రవీందర్ లు మాట్లాడుతూ.... ద్వాపర యుగంలో శ్రీకృష్ణ పరమాత్ముడు గోవర్ధన్ గ్రామంలో దేవేంద్రుని ఆగ్రహం నుండి గ్రామ వాసులను కాపాడడానికి తన చిటికెన వేలు తో గోవర్ధన పర్వతాన్ని ఎత్తి ఏడు రోజుల పాటు వారిని కాపాడడానికి, అందుకు కృతజ్ఞతగా గ్రామస్తులు తమ తహత్తు మేరకు వివిధ రకాల ఆహార పదార్థాలను తయారు చేసే ఆయనకు పెట్టారు. అందు వల్ల ప్రతి కార్తీక పంచమి నాడు ఇలా స్వామి వారికి అన్నకూట్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు.



### కాంగ్రెస్ పార్టీకి వస్తున్న ఆదరణ ఓర్వలేక బీఆర్ఎస్ నాయకులు

# చిల్లర రాజకీయాలు చేస్తున్నారు

- ప్రజలు బీఆర్ఎస్ పార్టీని నమ్మే పరిస్థితిలో లేరు
- కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు అండగా ఉంటుంది
- ముస్తాబాద్ మండల పట్టణ అధ్యక్షుడు గజ్జల రాజు

ప్రజాభూమి న్యూస్ ప్రతినిధి ముస్తాబాద్:

రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో పట్టణ అధ్యక్షుడు గజ్జల రాజు ఆధ్వర్యంలో పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణ అధ్యక్షుడు రాజు మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలో రైతులకు ఎలాంటి అన్యాయం జరగదని,ఎవరు ఆందోళన చెందవద్దని పేర్కొన్నారు.కావాలనే బీఆర్ఎస్ మాజీ మంత్రులు కేటీఆర్,హరీష్ రావు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలనలో వస్తున్న ఆదరణ చూసి ఓర్వలేక ప్రజల్లో కూడా వ్యతిరేకత తేవాలనే ఆలోచన మానుకోవాలన్నారు.ప్రజలు మిమ్మల్ని నమ్మే పరిస్థితి లేదని వెల్లడించారు.కుల గణన విషయంలో బీసిలు,ఎస్సిలు ఏదో జరుగుతుందని ఆందోళన చెందవలసిన అవసరం లేదన్నారు.ఆనాడు మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ కుటుంబ సమగ్ర సర్వే నిర్వహించి తప్పుడు సమాచారం వలన అనేక మంది ప్రభుత్వ సంక్షేమ పథకాలలో నష్టపోయారని తెలిపారు. జనాభా ప్రాతిపదికన కుల గణన చేయడం వలన ఏ కులానికి ఎంత అనే దానిపై అన్ని కులాలకు సమన్యాయం జరుగుతుందని తెలిపారు.కాబట్టి దీనిపై ఎలాంటి అనుమానాలు పెట్టుకోవద్దని సూచించారు.అనంతరం మాజీ ఎంపీటీసీ గుండెల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ మాజీ సర్పంచుల పెండింగ్ బిల్లులను బీఆర్ఎస్ ప్రభుత్వం చెల్లించకుండా ఆ నిందను కాంగ్రెస్ ప్రభుత్వంపై వేయడం సమంజసం కాదన్నారు. అధికారంలో ఉన్నప్పుడు బీఆర్ఎస్ ప్రభుత్వం సర్పంచులకు బిల్లులు చెల్లించకుండా వారి జీవితాలను రోడ్డుపైకి తెచ్చింది మీరు కాదా అని ప్రశ్నించారు.ఈ కార్యక్రమంలో గోపాల్ పల్లి మాజీ సర్పంచ్ జగ్గు నరేష్,మొర్రాపూర్ మాజీ సర్పంచ్ దేవేందర్ నాయక్,ఎంపీటీసీలు గుండెలి శ్రీనివాస్,దుబ్బాక స్వేచ్ఛ రాజు,బద్ది బాను,యారటి కర్ణాకర్,రేసు మల్లేష్ ,ఎన్ ఎస్ యూ ఐ మిరుదొడ్డి భాను,మార్కెట్ కమిటీ డైరెక్టర్ క్యారం రాజు,మామిండ్ల ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## కొనుగోలు కేంద్రాలను పరిశీలించిన మంత్రి పొన్నం



ప్రజా భూమి ప్రతినిధి తిమ్మాపూర్:

తిమ్మాపూర్ మండలం లోని రేణికుంట గ్రామం లో ఈ రోజు ఐ కె పి వరి కొనుగోలు కేంద్రాన్ని రాష్ట్ర రవాణా మరియు బీ సి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ మానకొండూర్ శాసన సభ్యులు కవ్వంపల్లి సత్యనారాయణ గారితో కలిసి వారి కొనుగోలు కేంద్రాన్ని సందర్శించారు అనంతరం ఆయన మాట్లాడుతూ సకాలంలో వర్షాలు పడి అధికంగా దిగుబడులు వచ్చాయని,రైతులకు మొట్ట మొదటగా రుణ మాఫీ చేసిన ప్రభుత్వం మదేనని అన్నారు, యాజమాన్యాన్ని అధికారులను తూకంలో ఇబ్బందులు లేకుండా చూడాలని ఆదేశించారు రైతులకు తాలు విషయంలో జాగ్రత్తగా ఉండాలని,వడ్లు కొనుగోలు చేసిన వెంటనే 3 రోజులలో డబ్బులు రైతుల ఖాతాలో జమ అవుతాయి అని అన్నారు అందుకే రైతుల పక్షాన మా ప్రభుత్వం ఎల్లపుడూ అండగా ఉంటుంది అని తెలిపారు ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు రాములు యాదవ్, యూత్ కాంగ్రెస్ మండల ప్రధాన కార్యదర్శి శ్రీధర్,కాంగ్రెస్ మండల నాయకులు గోగునూరి నరసింహారెడ్డి ఐ కే పి సి ఎ శ్రీధర్,రైతులు పాల్గొన్నారు.



### రోడ్డు ప్రమాద బాధితుల పట్ల ఔదార్యం: మంత్రి పొన్నం ప్రభాకర్

ప్రజా భూమి ప్రతినిధి తిమ్మాపూర్:

తిమ్మాపూర్ మండలంలోని నుస్తులాపూర్ స్టేజి వద్ద రాజీవ్ రహదారి పై ఆటోను వెనక నుంచి బైక్ డీ కొట్టింది ఆటోలో వెనక కూర్చున్న మహిళలతో పాటు బైక్ నడుపుతున్న వ్యక్తికి తీవ్ర గాయాలయ్యాయి అటుగా వెళ్తున్న మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రమాదాన్ని గ్రహించి కన్వాయినీ ఆపి క్షతగాత్రుల పరిస్థితి అడిగి తెలుసుకున్నారు వెంటనే కన్వాయిలో ఉన్న పోలీసు వాహనంలో క్షతగాత్రులను కరీంనగర్ ఆస్పత్రికి తరలించారు...

# ఎన్యుమరెటర్లకు ప్రజలు సహకరించాలి



ప్రజా భూమి ప్రతినిధి తిమ్మాపూర్:

సమగ్ర కుటుంబ సర్వేకై ఇండ్లకు వచ్చే ఎన్యుమరెటర్లకు ప్రజలు సహకరించాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి కోరారు జిల్లాలోని పలు ప్రాంతాలలో ఇళ్లకు స్టిక్కరింగ్ అంటిచే ప్రక్రియను కలెక్టర్,అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్,ట్రైనీ కలెక్టర్ అజయ్ యాదవ్ పరిశీలించారు తిమ్మాపూర్ మండలం మహత్మనగర్ గ్రామపంచాయతీ పరిధిలో ఆరో వర్డులోని కన్నం లింగయ్య ఇంటికి స్థిక్కరింగ్ అంటించే ప్రక్రియను పరిశీలించారు ఈ సందర్భంగా కలెక్టర్ పలు సూచనలు చేశారు ప్రభుత్వం సామాజిక,ఆర్థిక,విద్యా, ఉపాధి,రాజకీయ,కుల సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేకు చాలా ప్రాధాన్యత ఇస్తుందని అందువలన తప్పు సమాచారం ఇవ్వకుండా సరైన సమాచారాన్ని ఇస్తే భవిష్యత్తులో ఈ సమాచారం ఉపయోగపడుతుందని తెలిపారు సర్వే ఫారంలో ఎన్యుమారెటెర్లు ఎట్టి పరిస్థితుల్లో తప్పులు నింపవద్దని ఏవైనా సందేహాలు ఉంటే సూపర్వైసర్లు లేదా మున్సిపల్ కమిషనర్,ఎంపిడిఓ లను సంప్రదించి నివృత్తి చేసుకోవాలన్నారు ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ టి.విజయకుమార్,తహసీల్దార్ కె.విజయకుమార్,ఇతర సిబ్బంది పాల్గొన్నారు..



## సత్య సాయి పాఠశాలలో సైబర్ జాగృత దివస్

### అవగాహన కల్పించిన ఎస్సై జె కృష్ణారెడ్డి.

(ప్రజాభూమి బెజ్జంకి):

భారత ప్రభుత్వం ప్రతి నెల మొదటి బుధవారం సైబర్ జాగృత దివస్ జరుపుకోవాలని ఎస్సై జె కృష్ణారెడ్డి బుధవారం మండలంలో గల శ్రీ సత్య సాయి పాఠశాలలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూహాసైబర్ క్రైమ్ అనేది అంతర్జాతీయ స్థాయిలో అనేక రూపాల్లో జరుగుతున్న మోసమని, ఇంటర్నెట్‌ను సురక్షితంగా వినియోగించడం, తమ వ్యక్తిగత డేటాను రక్షించుకోవడం మరియు సైబర్ మోసాలను అరికట్టడం గురించి ప్రజల్లో అవగాహన కల్పించడమే ఈ దినోత్సవం యొక్క ప్రధాన లక్ష్యమని,దాన్ని అరికట్టేందుకు, సైబర్ నేరాలు జరగకుండా తీసుకోవలసిన జాగ్రత్తలను విద్యార్థులకు వివరించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, పోలీస్ సిబ్బంది,విద్యార్థులు పాల్గొన్నారు.



## మొదలైన ఇంటింటి సర్వే

### - ప్రారంభించిన జెడ్పి సీఈవో

(ప్రజాభూమి బెజ్జంకి):

ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన సమగ్ర కుటుంబ ఇంటింటి సర్వే సిద్దిపేట జిల్లా బెజ్జంకి మండలంలోని అన్ని గ్రామాలలో ప్రారంభించారు.రేగులపల్లి గ్రామంలో బుధవారం జెడ్పీ సీఈవో రమేష్,ఎంపీడీవో కడవేరుగు ప్రవీణ్ పాల్గొని సర్వే ను ప్రారంభించారు.ఈ సందర్భంగా జెడ్పి సీఈఓ మాట్లాడుతూ రాష్ట్రంలోని బీసీ,ఎస్సీ,ఎస్టీ,ఇతర బలహీనవర్గాల అభ్యున్నతి కోసం, వివిధ సామాజిక, ఆర్థిక,విద్య,ఉపాధి,రాజకీయ అవకాశాలను మెరుగుపరచడానికి,తగిన ప్రణాళికలు రూపొందించి అమలు చేయడమే ఈ సమగ్ర సర్వే ప్రధాన లక్ష్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో సూపరిండెంట్ అంజయ్య. పంచాయతీ కార్యదర్శి,ఎన్యుమారెటర్లు, తదితరులు పాల్గొన్నారు.



## దళారుల మోసానికి బలి కావద్దు

### ఏఎంసీ చైర్మన్ పులి కృష్ణ

(ప్రజాభూమి బెజ్జంకి)

మండలంలోని రైతులందరు ప్రభుత్వం ఏర్పాటు చేసిన సెంటర్ లోనే వడ్లు మరియు పత్తి అమ్ముకోవాలని వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పులి కృష్ణ అన్నారు. రైతు సోదరులు దళారుల మోసానికి బలి కావద్దని,దళారులు మార్కెట్ ఫీజు కట్టకుండా అక్రమంగా మార్కెట్ అనుమతి లేకుండా కొనుగోలు చెసినచో చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని,ప్రభుత్వం సూచించిన తేమ శాతంతో ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చి మద్దతు ధర పొందాలని తెలిపారు.



## ఆకస్మికంగా కొనుగోలు కేంద్రాలను తనిఖీ చేసిన అధికారులు

ప్రజాభూమి న్యూస్ ప్రతినిధి ముస్తాబాద్:

రాజన్న సిరిసిల్ల జిల్లాలోని పలు వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఉమ్మడి కరీంనగర్ జిల్లా స్పెషల్ ఆఫీసర్,ఎన్ హెచ్ఎం డైరెక్టర్, ఫుడ్ సేఫ్టీ కమిషనర్ ఆర్.వి కర్ణన్ బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా చర్యలు తీసుకోవాలని ఆయన ఆదేశించారు. ఆయన వెంట కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్ ఉన్నారు

ప్రజాభూమి



# సుంకిశాల ఘటన.. కేటీఆర్ ఆరోపణల్లో వాస్తవం లేదు

జలమండలి

**సుంకిశాల ప్రాజెక్టు గోడ కూలిన ఘటనలో భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ చేసిన ఆరోపణలను జలమండలి ఖండించింది.**

(ప్రజాభూమి ప్రతినిధి) హైదరాబాద్:

సుంకిశాల కాంట్రాక్టు సంస్థను బ్లాక్ లిస్టులో పెట్టాలని విచారణ కమిటీ చెప్పినా ప్రభుత్వం చర్యలు తీసుకోలేదంటూ కేటీఆర్ చేసిన ఆరోపణల్లో వాస్తవం లేదని స్పష్టం చేసింది. ఈ ఘటనలో జలమండలితోపాటు ప్రత్యేకంగా రాష్ట్ర విజిలెన్స్, ఎన్‌ఫోర్స్‌మెంట్ విచారణ జరిపిందని స్పష్టం చేసింది. నిర్దేశించిన సమయంలో కాంట్రాక్టర్ పనులు పూర్తి చేయలేదని, ఆ కారణంగా కాంట్రాక్టు సంస్థకు నోటీసులు ఇవ్వాలని ప్రభుత్వానికి కమిటీ సిఫారసు చేసినట్లు జలమండలి వెల్లడించింది. అలాగే కమిటీ పూర్తి నివేదిక ఆధారంగా కాంట్రాక్టు సంస్థపై తదుపరి చర్యలు ఉంటాయని జలమండలి పేర్కొంది. కాళేశ్వరం నీళ్లను గండిపేటలో కలిపి మూసీలోకి పంపించడానికి రూ.5,500 కోట్లు ఖర్చు చేస్తున్నారని, ఇది మరో కుంభకోణమంటూ కేటీఆర్ చేసిన వ్యాఖ్యలను తప్పుబట్టింది. హిమాయత్ సాగర్, ఉస్మాన్ సాగర్‌లకు పునరుజ్జీవం కల్పించేందుకే మల్లన్న సాగర్ నుంచి నీళ్లు తీసుకురావడానికి గోదావరి ఫేజ్-2 పథకాన్ని రూపకల్పన చేసినట్లు తెలిపింది. రూ.1100 కోట్లతో కొండ పోచమ్మ సాగర్ నుంచి హైదరాబాద్ తాగునీటి అవసరాలకు జలమండలి ఇప్పటి వరకు ఎలాంటి అంచనాలు రూపొందించలేదని స్పష్టం చేసింది.

# అమెరికాలో ట్రంప్ 2.0..

## అధ్యక్ష ఎన్నికల్లో ట్రంప్ జయభేరి



**అమెరికా** అధ్యక్ష ఎన్నికల్లో రిపబ్లికన్ పార్టీ అభ్యర్థి, మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఘన విజయం సాధించారు. తాజాగా విస్కాన్సిన్‌లో గెలుపుతో మేజిక్ ఫిగర్ (270)ను దాటి 292 ఎలక్టోరల్ ఓట్లతో జయకేతనం ఎగురవేశారు. ఇంకా రెండు రాష్ట్రాల్లో ట్రంప్ ఆధిక్యంలో కొనసాగుతున్నారు. ఆయనకు ఇంకా దాదాపు 17కు పైగా ఎలక్టోరల్ ఓట్లు దక్కే అవకాశం ఉంది. అధికారం చేజిక్కించుకోవడానికి కీలకమైన స్వింగ్ రాష్ట్రాల్లోని జార్జియా, నార్త్ కరోలినా, పెన్సిల్వేనియా, విస్కాన్సిన్ రాష్ట్రాలను సొంతం చేసుకున్నారు. దీంతో పాటు మరో మూడు స్వింగ్ స్టేట్స్‌లో ఆధిక్యంలో కొనసాగుతున్నారు. ఇప్పటివరకు వెలువడిన ఫలితాల ప్రకారం..

ట్రంప్ 292 ఎలక్టోరల్ ఓట్లతో ఆధిక్యంలో కొనసాగుతున్నారు. ప్రస్తుతం ఆయన జార్జియా, పెన్సిల్వేనియా, నార్త్ కరోలినా, కాన్సస్, అయోవా, మోంటానా, యుటా, నార్త్ డకోటా, వయోమింగ్, సౌత్ డకోటా, నెబ్రాస్కా, ఓక్లహోమా, టెక్సాస్, ఆర్కాన్సాస్, లూసియానా, ఇండియానా, కెంటకీ, టెన్నెసీ, మిస్సోరి, మిసిసిపి, ఒహాయో, వెస్ట్ వర్జీనియా, అలబామా, సౌత్ కరోలినా, ఫ్లోరిడా, ఐడహో, విస్కాన్సిన్ రాష్ట్రాలను సొంతం చేసుకున్నారు.

మరోవైపు అత్యంత కీలకమైన స్వింగ్ రాష్ట్రాల్లో జార్జియా, నార్త్ కరోలినా, పెన్సిల్వేనియా, మిషిగన్ రిపబ్లికన్ల వశమయ్యాయి. నెవడా, ఆరిజోనాలోనూ ట్రంప్ ముందంజలో దూసుకెళ్తున్నారు.

ఇక, అమెరికా ఎన్నికల ఫలితాల్లో డెమోక్రటిక్ పార్టీ అభ్యర్థి కమలా హారిస్ 224 ఎలక్టోరల్ సీట్లను కైవసం చేసుకున్నారు. కాలిఫోర్నియా, ఒరెగన్, వాషింగ్టన్, న్యూ మెక్సికో, వర్జీనియా, ఇల్లినోయీ, న్యూజెర్సీ, మేరీల్యాండ్, వెర్మాంట్, న్యూయార్క్, కనెక్టికట్, డెలవేర్, మసాచుసెట్స్, రోడ్ ఐల్యాండ్, కొలరాడో, హవాయి, న్యూహ్యాంప్‌షైర్, మిన్నెసోటా, డిస్ట్రిక్ట్ ఆఫ్ కొలంబియాను సొంతం చేసుకున్నారు.



# తెలంగాణలో నిలిచిపోయిన మద్యం సరఫరా

**సాంకేతిక సమస్య కారణంగా తెలంగాణ వ్యాప్తంగా మద్యం సరఫరా నిలిచిపోయింది.**

హైదరాబాద్: సాంకేతిక సమస్య కారణంగా తెలంగాణ వ్యాప్తంగా మద్యం సరఫరా నిలిచిపోయింది. మద్యం డిపోల నుంచి డీలర్లు మద్యం తెచ్చుకోలేని పరిస్థితి ఏర్పడింది.

ప్రస్తుతం దుకాణాలకు సరఫరా, బిల్లింగ్ ప్రక్రియ పూర్తిగా ఆన్‌లైన్ ద్వారానే కొనసాగుతోంది. ఈ నేపథ్యంలో డీలర్లు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. రాత్రి లోపు సర్వర్ సమస్య పరిష్కారమవుతుందని అధికారులు చెబుతున్నారు.

# సమగ్ర కుల గణనకు ప్రజలు సహకరించాలి





## పిఎసి చైర్మన్, ఎమ్మెల్యే గాంధీ

## శేరిలింగంపల్లిలో ప్రారంభమైన తెలంగాణ సమగ్ర కుల గణన

(ప్రజాభూమి ప్రతినిధి) హైదరాబాద్:

తెలంగాణ సమగ్ర కుల గణనకు శేరిలింగంపల్లి నియోజకవర్గ ప్రజలు పూర్తిస్థా యిలో సహకరించాలని, సర్వే సమయంలో అధికారుల కు పూర్తి వివరాలు అందజేయాలని తెలంగాణ పిఏసి చైర్మన్, శేరిలింగంపల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే అరెక పూడి గాంధీ పిలుపునిచ్చారు. తెలంగాణ వ్యాప్తంగా చేప డుతున్న సమగ్ర కులగణన శేరిలింగంపల్లి నియోజకవర్గ ంలో బుధవారం లాంఛనంగా ప్రారంభమైంది. నియోజ కవర్గం పరిధిలోని వివేకానంద నగర్ సప్తగిరి కాలనీలో గల ఎమ్మెల్యే గాంధీ నివాసానికి డిప్యూటీ కమిషనర్ కృష్ణయ్య ఆధ్వర్యంలో చేరుకున్న అధికారులు కుల గణ నను ప్రారంభించి ఎమ్మెల్యే ఇంటికి స్టిక్కర్ అంటించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ దేశ చరిత్రలో తొలిసారిగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా సమగ్ర కుల గణన చేపట్టడం జరుగుతు ందని, ఈ చర్య ఎంతో గొప్ప విషయమని అన్నారు. తెలంగాణ ప్రజలు ఎన్నో ఏళ్లుగా ఎదురుచూస్తున్న కల నేటితో నెరవేరుతుందని, సమగ్ర కులగణనకు ముందు కు వచ్చిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సమగ్ర కులగణనతో బడుగు బలహీన వర్గాలు, వెనుకబడిన తరగతుల కులాల జాబితాను సిద్ధం చేసి అభివృద్ధి ఫలాలు, ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులకు అందేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. అధికారులు ఖచ్చితత్వంతో కూడిన సర్వే నిర్వహించాలని, ఎక్కడ ఏ పొరపాటు జరుగకుండా అన్ని రకాల చర్యలు తీసు కోవాలని, అన్ని జాగ్రత్తలు పాటించాలని ఎమ్మెల్యే గాంధీ అధికారులకు సూచించారు. కులగణన కోసం వచ్చిన అధికారులకు ప్రజలు పూర్తి గా సహకరించాలని, నిజాలు మాత్రమే చెప్పాల న్నారు. అప్పుడే సరైన కుల జాబితా రూపొందుతుందని ,ప్రతి ఒక్కరు కులగణన కార్యక్రమంలో పాల్గొని పూర్తి వివరా లు అందించాలని ఎమ్మెల్యే గాంధీ పిలుపునిచ్చారు.

# ఐటీ కారిడార్‌లో డ్రగ్స్ ముఠా అరెస్ట్

## 70 గ్రాముల హెరాయిన్ స్వాధీనం

## ముగ్గురిని అరెస్ట్ చేసిన టాస్కూఫోర్స్ పోలీసులు

(ప్రజాభూమి ప్రతినిధి) హైదరాబాద్:

గచ్చిబౌలి ఐటీ కారిడార్ పరిధిలో డ్రగ్స్ విక్రయిస్తున్న ముఠాను ఎక్సైజ్ టాస్క్ ఫోర్స్ పోలీసులు అరెస్టు చేశారు ముగ్గురు సభ్యుల ముఠాను అదుపులోకి తీసుకున్న పోలీసులు వీరి వద్ద నుంచి 70 గ్రాముల హెరాయిన్ ను స్వాధీనం చేసుకున్నారు.. టాస్క్ ఫోర్స్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. వెస్ట్ బెంగాల్ రాష్ట్రంలోని మాల్దా జిల్లాకు చెందిన అజ్మల్ హుస్సేన్(32), నూర్ ఆజంఖాన్(24)లు నగరానికి వలస వచ్చి నానక్ రాంగుడలో నివాసం ఉంటూ స్థానికంగా లేబర్లుగా పనిచేస్తున్నారు. తమ సొంత గ్రామానికి చెందిన ఓ వ్యక్తి నుండి 70 గ్రాముల హెరాయిన్ ను గ్రాము వెయ్యి రూపాయల చొప్పున కొనుగోలు చేసి నగరానికి తీసుకువచ్చారు. నానక్ రాంగుడ లేబర్ కాలనిలో ఉంటున్న వీరు అక్కడే ఉ ండే సురోజ్‌కు గ్రాము 5000 రూపాయల చొప్పున అమ్మేందుకు ప్రయత్నించారు. ఈ నెల 4వ తేదిన వీరు హేరాయిన్ ను నగరానికి తీసుకురాగా, స్థానికంగా ఐటీ ఉద్యోగులకు విక్రయించి సొమ్ము చేసుకోవాలని ప్లాన్ వేశారు. కాగా ఈ విషయమై సమాచారం అందుకున్న రంగారెడ్డి జిల్లా ఎక్సైజ్ టాస్క్ ఫోర్స్ పోలీసులు బుధవారం సాయంత్రం నానక్‌రాంగూడ అపోలో హాస్పిటల్ సమీపంలోని లేబర్ కాలనీపై దాడి చేశారు. అజ్మల్‌హుస్సేన్, ఆజంఖాన్ , సురోజ్‌లను అదుపులోకి తీసుకొని వీరి వద్ద నుండి 35వేల రూపాయల విలువైన 70 గ్రాముల హెరాయిన్‌ను స్వాధీనం చేసుకొని ముగ్గురిని అరెస్ట్ చేశారు.



# జేఈఈ అడ్వాన్స్‌డ్ మూడేళ్లు రాయొచ్చు

**ఐఐటీల్లో బీటెక్ సీట్ల భర్తీకి నిర్వహించే జేఈఈ అడ్వాన్స్‌డ్ పరీక్షను ఇప్పటి వరకు వరుసగా రెండు సంవత్సరాలు మాత్రమే రాసే అవకాశం ఉండగా.. ఇప్పటినుంచి మూడేళ్లు రాసుకోవచ్చని కేంద్రం ప్రకటించింది.**

హైదరాబాద్: ఐఐటీల్లో బీటెక్ సీట్ల భర్తీకి నిర్వహించే జేఈఈ అడ్వాన్స్‌డ్ పరీక్షను ఇప్పటివరకు వరుసగా రెండు సంవత్సరాలు మాత్రమే రాసే అవకాశం ఉండగా.. ఇప్పటి నుంచి మూడేళ్లు రాసుకోవచ్చని కేంద్రం ప్రకటించింది. దీంతో 2022-23 విద్యాసంవత్సరంలో ఇంటర్ పాసైన వారికి కూడా ఈసారి ఈ పరీక్ష రాసేం దుకు అర్హత లభించింది. అడ్వాన్స్‌డ్- 2025 నిర్వహణ బాధ్యత తీసుకున్న ఐఐటీ కాన్పూర్ ఈ విషయాన్ని మంగళవారం ప్రకటించింది. 2000 అక్టోబరు 1 లేదా ఆ తర్వాత జన్మించిన వారు మాత్రమే 2025 అడ్వాన్స్‌డ్ పరీక్ష రాసేందుకు అర్హులని తెలిపింది. ఎస్సీ, ఎస్టీ, దివ్యాంగులకు అయిదేళ్ల మినహా యింపు ఇచ్చారు. ఈ వర్గాల్లో 1995 అక్టోబరు 1 లేదా ఆ తర్వాత పుట్టినవారు కూడా ఈ పరీక్షకు హాజరు కావొచ్చు. సిలబస్‌లో ఎటువంటి మార్పు లేదని ఐఐటీ కాన్పూర్ వెల్లడించింది.

# మున్నూరు కాపు సంఘం నూతన నియామకం

ప్రజాభూమి ప్రతినిధి, గన్నేరువరం

గన్నేరువరం మండలంలోని చీమల కుంటపల్లిలో మున్నూరు కాపు సంఘం గ్రామ శాఖ కార్యవర్గాన్ని మున్నూరు కాపు సంఘం మండల అధ్యక్షుడు బొడ్డు సునీల్ ఆధ్వర్యంలో ఎన్నుకున్నారు. అధ్యక్షునిగా జంగిటి ప్రకాష్, గౌరవ అధ్యక్షులుగా దానబోయిన లక్ష్మయ్య, సలహాదారులుగా గాదె కనకయ్య, దానబోయిన ప్రతాప్,,ఉపాధ్యక్షులుగా బుడుగు మల్లయ్య, గాదె వెంకన్న, ప్రధాన కార్యదర్శిగా. దానబోయిన ప్రవీణ్, కార్యదర్శిగా గాదె రాజు, సహాయ కార్యదర్శులుగా దాన బోయిన అంజయ్య, సుంకరి మల్లేశం, కార్యవర్గ సభ్యులుగా అప్పాల తిరుపతి, గాదె అంతయ్య, గాదె నర్సయ్య, సుంకరి బాలయ్య, జంగిటి కనకయ్య, సుంకరి నరసయ్య లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో సంఘం నియోజకవర్గ అధ్యక్షులు గంప వెంకన్న, రాష్ట్ర కార్యదర్శి పురం శెట్టి బాలయ్య, చీమలకుంటపల్లె మున్నూరుకాపు సంఘం నాయకులు పాల్గొన్నారు.



ప్రజాభూమి

# విద్యుత్ ఛార్జీలు పెంచకపోవడం సాహసోపేత నిర్ణయం

**డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కను అభినందించిన ఐరన్, స్టీల్ అసోసియేషన్.**

ప్రజా భూమి ప్రతినిధి, హైదరాబాద్





విద్యుత్ ఛార్జీలు పెంచకుండా రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం సాహసోపేతమైనదని స్టీల్, ఐరన్ పరిశ్రమల యజమానులు తెలిపారు. ఇది చార్జీలు పెంచితే రాష్ట్రాల్లోని స్టీల్, ఐరన్ పరిశ్రమలు మూసి వేసుకునే పరిస్థితి ఏర్పడేదని వివరించారు. బుధవారం ఐరన్ అండ్ స్టీల్ మానుఫాక్చరర్స్ అసోసియేషన్ టి ఐ ఎస్ ఎం ఎ ప్రతినిధులు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లును అభినందించారు. బుధవారం ఉదయం టి ఐ ఎస్ ఎం ఎ ప్రతినిధులు ప్రజాభవన్ లో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కను కలిసి అభినందించారు. విద్యుత్ ఛార్జీలు పెంచకపోవడం, 24 గంటల పాటు అంతరాయం లేకుండా నాణ్యమైన విద్యుత్ సరఫరా చేయడం వల్ల తమ పరిశ్రమలకు గొప్ప ఊరట లభించిందనీ భట్టి విక్రమార్కకు తెలిపారు. ప్రభుత్వం అందిస్తున్న ప్రోత్సాహాన్ని అందిపుచ్చుకొని గ్రామీణ ప్రాంతాల్లో పరిశ్రమలు విస్తరించాలని టి ఐ ఎస్ ఎం ఎ ప్రతినిధులకు భట్టి సూచించారు. గ్రామీణ ప్రాంతాల్లోకి పరిశ్రమలు విస్తరించడం మూలంగా స్థానిక యువతకు ఉపాధి, ఆదాయ మార్గాలు లభిస్తాయని .. పరిశ్రమలకు తక్కువ ధరలో వనరులు లభిస్తాయని.. ప్రభుత్వానికి ఆదాయం సమకూరుతుందని డిప్యూటీ సీఎం వారికి వివరించారు. సీఎంను కలిసిన వారిలో జాయింట్ ప్రెసిడెంట్ ప్రమోద్ అగర్వాల్, వైస్ ప్రెసిడెంట్ నీరజ్ గొయెంక, జాయింట్ సెక్రెటరీ సుధాంశు శేఖర్, కోశాధికారి వినోద్ అగర్వాల్ తదితరులు ఉన్నారు.

# కడప ఎస్పీ హర్షవర్ధన్ రాజుపై బదిలీ వేటు

ప్రజా భూమి ప్రతినిధి, అమరావతి

అమరావతి, నవంబర్ 6 : కడ ప జిల్లా ఎస్పీ పై ప్రభుత్వం బదిలీ వేటు వేసింది. వై ఎస్ జగన్ మోహనరెడ్డి సతీమణి వైఎస్ భారతి పీఏ వర్ర రవీందర్ రెడ్డి విషయంలో జిల్లా పోలీసులు నిర్లక్ష్యంగా వ్యవహరించారని ఆరోపణలు వెల్లువెత్తాయి. అలాగే వైఎస్ఆర్ కడప జిల్లా ఎస్ పి హర్షవర్ధన్ రాజు వైఎస్ఆర్సీపీ నాయకులకు అనుకూలంగా వ్యవహరిస్తున్నట్లు ఆయనపై ఆరోపణలు ఉన్నాయి. ఎస్పితో పాటు సర్కిల్ ఇన్స్పెక్టర్‌ను కూడా డీజీపీ ద్వారాకా తిరు మలరావు సస్పెండ్ చేస్తూ బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు.





# ఎస్ ఆర్ నగర్ పోలీసులకు డీజిపి ప్రశంస

ప్రజా భూమి ప్రతినిధి, అమీర్‌పేట

దొంగిలించబడిన,పోగొట్టుకున్న సెల్ ఫోన్ల రికవరీలో హైదరాబాద్ సిటీ కమీషనరేట్ పరిధిలో ఎ స్ ఆర్ నగర్ పోలీసులు ఉత్తమ ప్రతిభ కనబరిచినందుకు ఎస్ హెచ్ ఓ ఎస్ ఆర్ నగర్ టీ. శ్రీనాథ్ రెడ్డి డీజీపీ జితేందర్ చేతుల మీదుగా మంగళవారం ప్రశంసా పత్రం అందుకున్నారు. ఎస్ నగర్ పోలీస్ స్టేటస్ పరిధిలో ఏప్రిల్ 2023 నుండి అక్టోబర్ - 2024 సంవత్సరం మధ్యలో ఎస్ నగర్ పోలీస్ స్టేటస్ పరిధిలో 1238 సెల్ ఫోన్స్ ట్రేసబిలిటీ కాగా, అందులో 542 సెల్ ఫోన్లను గుర్తించి స్వాధీనం చేసుకొని సెల్ ఫోన్ యజమానులకు అందజేయడం జరిగింది. సెల్ ఫోన్లను గుర్తించి రికవరీ చేయడంలో ఉత్తమ ప్రతిభ కనబరిచినందుకు డిజిపి జితేందర్ నగర్ పోలీసు అధికారులు, సిబ్బందిని ప్రత్యేకంగా అభినందించినారు. ఈ ప్రశంసా పత్రాన్ని ఎస్ నగర్ సీఐ టీ శ్రీనాథ్ రెడ్డి కు అందజేశారు

# కూటమి ప్రభుత్వంలో చిన్న పత్రికలకు న్యాయం చేస్తాం..

**ప్రాంతీయ పత్రికలకు గుడ్ న్యూస్ ..**

**జీఎస్టీ, ఐటీ రిటర్న్స్‌తో సంబంధం లేకుండా అక్రిడిటేషన్లు..**

**ఎంప్యానల్‌మెంట్ పత్రికలే కాదు... రెగ్యులర్ పత్రికలను గుర్తిస్తాం.**

**పత్రాలు పరిశీలన తరువాతే ప్రకటనలు జారీ**

**సమాచార శాఖ మాత్యులు కొలుసు పార్థసారథి**

**ఆంధ్రప్రదేశ్ పత్రికా సంపాదకుల సంఘం ఆధ్వర్యంలో వినతి**

ప్రజా భూమి ప్రతినిధి, అమరావతి,






గత ప్రభుత్వంలో జీఎస్టీ ఐటీ రిటర్న్స్ అంటూ ఇబ్బందులు ఎదుర్కొన్న ప్రాంతీయ పత్రికల ఎడిటర్లకు సమాచార శాఖా మంత్రి శుభవార్త చెప్పారు. క్యాబినేట్ సమావేశం అనంతరం సచివాలయం పబ్లిసిటీ సెల్‌లో మంత్రి పార్థ సారధి ఆంధ్రప్రదేశ్ పత్రికా సంపాదకుల సంఘం (ఏపీ ఎస్ఎస్) నేతలు ఆయన్ని కలిశారు. చిన్నపత్రికలకు ఎదుర వుతున్న సమస్యలను మంత్రి పార్థ సారధి సమాచార శాఖ డైరెక్టర్ హిమాన్షు శుక్లా దృష్టికి తీసుకువెళ్లారు. గత ప్రభు త్వంలో అనేక కష్టాలు పడ్డామని కూటమి ప్రభుత్వం లోనైనా ప్రాంతీయ పత్రికలను గుర్తించి న్యాయం చేయాల ని కోరారు. దీంతో స్పందించిన మంత్రి పార్థ సారధి ఇక నుంచి జీఎస్టీ, ఐటీ రిటర్న్‌తో సంబంధం లేకుండానే అక్రి డిటేషన్లు, యాడ్స్ మంజూరు చేస్తామని అన్నారు. ముఖ్యమ ంత్రి నారా చంద్రబాబు నాయుడు ఏ జిల్లాలో అయితే పర్యటిస్తారో ఆ జిల్లాలో ఎంప్యానల్‌మెంట్ పత్రిక లతో పాటు రెగ్యులర్‌గా వచ్చే పత్రికలకు కూడా యాడ్స్ ఇస్తామ ని మంత్రి హామీ ఇచ్చారు.ఎంప్యానల్‌మెంట్ ఉన్న పత్రికల కు వారి రేటు కార్డు ప్రకారం ఇస్తామని అలాగే రెగ్యులర్‌గా వచ్చే వాటిని గుర్తించి ఇంత అని రేటు కేటాయించిన తర్వాత యాడ్స్ మంజూరు చేస్తామన్నారు గుర్తింపు పొంది న ఛార్టర్డ్ అకౌంట్‌తో సీఏ సర్టిఫికెట్ కలిగి ఉండాలన్నారు. ప్రాంతీయ పత్రికలందరికీ కూటమి ప్రభుత్వంలో న్యాయం చేస్తామన్నారు. అందరి సమస్యలు వింటామని, అవసరమై తే అన్ని యూనియన్లతో సమావేశం నిర్వహిస్తామన్నారు. ప్రాంతీయ పత్రికలను ఇబ్బంది పెట్టొద్దని రెగ్యులర్‌గా వచ్చే వాటిని గుర్తించి యాడ్స్ ఇవ్వాలని తెలిపారు.ఎంతో కాలం నుంచి ప్రాంతీయ పత్రికల ఎడిటర్లు ఎదుర్కొంటు న్న సమస్యకు మంత్రి పార్థసారధి పరిష్కారం చూపించా రు. దీంతో ఆంధ్రప్రదేశ్ పత్రిక సంపాదన సంఘం ఆధ్వ ర్యంలో మంత్రి పార్థ సారధికి ధన్యవాదాలు తెలియజేశా రు మంత్రిని కలిసిన వారిలో ఏపీఎంపిఎ రాష్ట్ర అధ్యక్షులు వీర్ల శ్రీరామ్ యాదవ్. ఆంధ్రప్రదేశ్ పత్రికా సంపాదకుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు (ఏపీఎస్ఎస్) కుర్మాప్రసాద్ , ఏపీజేయూ ప్రధాన కార్యదర్శి కాకుమాను వెంకట వేణు, పోతుల వెంకట్, కోటేశ్వరరావు తదితరులు ఉన్నారు.

# శాసన వ్యవస్థకు పారదర్శకతే ప్రాణం స్పీకర్ అయ్యన్నపాత్రుడు

సిడ్నీ (ఆస్ట్రేలియా), నవంబర్ 6 : పారదర్శకతే శాసన వ్యవస్థను న్యాయ, కార్యనిర్వాహక వ్యవస్థలకు భిన్నంగా నిలుపుతోందని ఆంధ్రప్రదేశ్ శాసన సభ గౌరవ స్పీకర్ అయ్యన్నపాత్రుడు అన్నారు. రాజ్యాంగం సభ నియమాలు శాసన వ్యవస్థ పనితీరులో దాపరికానికి తావు లేకుండా చేశాయి. ప్రజలు చట్టసభ కార్యకలాపాలను పరిశీలించి, తమ అభిప్రాయాలు వెల్లడించేందుకు అవకాశం కల్పించడం పారదర్శకతకు పునాదిగా నిలుస్తుంది. ఈ పారదర్శకతను పెంపొందించేందుకు ఆంధ్ర ప్రదేశ్ చట్టసభలు ప్రత్యక్ష ప్రసారం నిర్వహిస్తున్నాయని స్పీకర్ తెలిపారు.సిడ్నీలోని 67వ కామన్వెల్త్ పార్లమెంటరీ మహాసభల్లో "ఉత్తమ విధానాల అమలు ద్వారా పార్లమెంటరీ ప్రజాస్వామ్యం ప్రతిష్టత" అనే అంశంపై చర్చలో పాల్గొంటూ, శాసనసభ కమిటీ పనితీరుకు మరింత పారదర్శకత అవసరమని అయ్యన్నపాత్రుడు అభిప్రాయపడ్డారు. కమిటీ సమావేశాల వివరాలను ప్రజలకు చేరవేసేందుకు అన్ని పక్షాల చర్చ ద్వారా ఏకాభిప్రాయం సాధించాల్సిన అవసరం ఉందని ఆయన తెలిపారు. శాసన సభ ప్రధాన కర్తవ్యం చట్టాలను రూపొందించడం అని, అయితే చట్టాలపై సమగ్ర చర్చకు తగినంత సమయం దొరక్కపోవడం దురదృష్టకరమని ఆయన పేర్కొన్నారు. ప్రజల రోజువారి సమస్యల పరిష్కారంలో శాసన సభ్యులు నిమగ్నమవడం వల్ల చట్టాలపై పరిశోధనకు తగిన సమయం దొరకడం లేదని స్పీకర్ ఆవేదన వ్యక్తం చేశారు. స్థానిక సంస్థలు, ఇతర ప్రభుత్వ సంస్థలు తమ బాధ్యతలను సక్రమంగా నిర్వహిస్తే శాసన సభ్యులకు భారం తగ్గుతుందని చెప్పారు.ప్రశ్నల సమయం, శూన్యకాలం, ప్రత్యేక ప్రస్తావనలు వంటి సాధనాలు ఉన్నప్పటికీ, శాసనసభ పనిదినాలు తక్కువగా ఉండటం వల్ల ఆశించిన ఫలితాలు సాధించడం కష్టమవుతుందని



అన్నారు.అందుకే, ఏడాదిలో కనీసం ఎన్ని రోజులు చట్టసభలు సమావేశం కావాలన్నది రాజ్యాంగ సవరణ ద్వారా నిర్ధారించాలని ఆయన సూచించారు. ప్రజల సమస్యల పరిష్కారం కోసం ఆంధ్రప్రదేశ్ శాసనసభ ఏడాదికి కనీసం 70 రోజులు సమావేశమవడం మంచిదని అయ్యన్న పాత్రుడు గారు అభిప్రాయపడ్డారు.అంతేకాకుండా, సమాచార సాంకేతిక పరిజ్ఞానాన్ని ఆంధ్రప్రదేశ్ శాసన వ్యవస్థలో విస్తృతంగా ప్రవేశపెట్టబోతున్నామని, త్వరలోనే కాగితరహిత కార్యకలాపాల కోసం చర్యలు తీసుకుంటున్నామని స్పీకర్ తెలిపారు.ప్రపంచంలోని ఉత్తమ విధానాలను ఆంధ్రప్రదేశ్ రాష్ట్రము ఎప్పుడూ స్వీకరించేందుకు సిద్ధమై ఉందని స్పీకర్ అయ్యన్నపాత్రుడు అన్నారు.

# గ్రామీణ ప్రాంతాలలో మౌలిక సదుపాయాల కల్పనతోనే అభివృద్ధి సాధ్యం



**ప్రత్తిపాటి పుల్లారావు**

**దింతెనపాడు గ్రామంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంఖు స్థాపన చేసిన ప్రత్తిపాటి**


ప్రజా భూమి ప్రతినిధి, చిలకలూరిపేట

యడ్లపాడు మండలం దింతెనపాడు గ్రామంలో పలు అభివృద్ధి పనులకు మాజీ మంత్రి వర్యులు, రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు, స్థానిక శాసన సభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు శంఖుస్థాపన చేశారు. గ్రామంలో నూతనంగా బస్ షెల్టర్ మరియు అంతర్గత రహదారులు, సైడు కాలువల నిర్మాణం 14 లక్షల రూపాయల వ్యయంతో నిర్మిస్తున్నట్లు,నియోజకవర్గంలో ప్రతీ గ్రామంలో మౌలిక సదుపాయాల కల్పనే లక్ష్యంగా పని చేస్తున్నట్లు ప్రత్తిపాటి పుల్లారావు తెలియజేశారు. సుమారు 4500 కోట్ల రూపాయలతో గ్రామీణ ప్రాంతాలలో రోడ్లు, సైడు కాలువల వంటి పలు అభివృద్ధి కార్యక్రమాలకు తెలుగుదేశం ప్రభుత్వం శ్రీకారం చుట్టింది సందర్భంగా వారు తెలిపారు. కార్యక్రమంలో జనసేన నియోజకవర్గ ఇన్చార్జి తోట రాజా రమేష్, మండల పార్టీ అధ్యక్షులు కామినేని సాయిబాబు, గ్రామ పార్టీ నేతలు అత్తోట శ్రీనివాసరావు, దేవరపు చౌదరి తదితరులు పాల్గొనడం జరిగింది.

# జై బాలయ్య

## ఇదెక్కడి మాస్.. అయ్య.. బాబోయ్

ప్రజా భూమి ప్రతినిధి



జై బాలయ్య'.. ఆంధ్రా నుండి అమెరికా వరకు ఈ స్లోగన్ చాలా ఫేమస్. ఎంత ఫేమస్ అంటే ఎలాంటి ఈవెంట్‌లో అయినా 'జై బాలయ్య' అనే నినాదం మారు మోగేంత. కేవలం తెలుగు వాళ్లే కాదు ఈ మధ్య అమెరికన్స్ కూడా బాలయ్యకు అభిమానులుగా మారుతున్నారు. సోషల్ మీడియా పుణ్యమా అని కొందరు ఎన్ ఆర్ ఐ లు బాలయ్య డైలాగ్స్ తెలుగులో చెప్తున్న వీడియోలు రీల్స్ రూపంలో వైరల్ అయ్యాయి.

### బాలయ్యా నా మజాకా..

ఇదంతా ఇప్పుడు ఎందుకు చెప్తున్నా అంటే.. తాజాగా జరిగిన అమెరికా ఎన్నికల్లో 'బాలయ్య' పేరు కూడా ఉంది. అమెరికాలో బ్యాలెట్ పత్రం ద్వారా.. అధ్యక్షుడిని ఎన్నుకుంటుంటారు. పోటీల్లో ఉండే .. ప్రముఖ పార్టీలు కాకుండా.. థర్డ్ పార్టీగా వ్యవహరించే పోటీ దారుల్లో ఎవరినైనా ఎన్నుకోవాలంటే.. చివరి కాలమ్ లో వారి పేరు రాయాల్సి ఉంటుంది. ఈ కాలమ్ లోనే మన బాలయ్య పేరు కనిపించింది. దీంతో కొందరు ఈ బ్యాలెట్ పత్రాన్ని సోషల్ మీడియా పేజీల్లో షేర్ చేశారు. అది కాస్త వైరల్ గా మారింది. అమెరికా బ్యాలెట్ పేపర్ పై బాలయ్య పేరు చూసి నెటిజన్స్ అంతా షాక్ అవుతున్నారు. కొందరేమో 'ఇదెక్కడి మాస్ రా మావా అని, బాలయ్య క్రేజ్ వేరే లెవెల్ అంటూ కామెంట్స్ చేస్తున్నారు. కాగా ఇలా బ్యాలెట్ పేపర్ పై బాలయ్య పేరు కనిపించడం ఇది రెండోసారి.

# డెడికేటెడ్ కమిషన్ ఛైర్మన్‌తో బీసీ కమిషన్ ఛైర్మన్ భేటీ



ప్రజా భూమి ప్రతినిధి, హైదరాబాద్

ఖైరతాబాద్‌లోని బీసీ కమిషన్ కార్యలయంలో బుధవారం కమిషన్ ఛైర్మన్ జి. నిరంజన్, సభ్యులు రాపోలు జయ ప్రకాష్ , తిరుమలగిరి సురేందర్ , శ్రీమతి బాలలక్ష్మి రంగు గార్లను ఇటీవలే డెడికేటడ్ కమిషన్ ఛైర్మన్‌గా నియమితులైన బూసాని వెంకటేశ్వర రావు మార్యద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా స్థానిక సంస్థల్లో బీసీ రిజర్వేషన్ల కు సంబంధించి, ఇంత వరకు బీసీ కమిషన్ జరిపిన అధ్యయన వివరాలను వారు అడిగి తెలుసుకున్నారు.ఈ భేటీలో బి. సైదులు సెక్రె టరీ , మహాత్మా జ్యోతిభా పూలే రెసిడెన్షియల్ స్కూల్స్ సొసైటి, బీసీ కమిషన్ డిప్యూటీ డైరె క్టర్ శ్రీనివాస్ రావు, శ్రీ లక్ష్మి నారాయణ రీసర్చ్ ఆఫీసర్, ప్రత్యేక అధికారి జి. సతీష్ కుమార్ పాల్గొన్నారు.

ప్రజాభూమి

ట్రంప్ ఎఫెక్ట్

# ఐటీ స్టాక్స్‌లో కొనుగోళ్లు.. దూసుకెళ్లిన సూచీలు



దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు లాభాల్లో ముగిశాయి. సెన్సెక్స్ 901 పాయింట్లు, నిఫ్టీ 274 పాయింట్లు చొప్పున లాభపడ్డాయి. దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు భారీ లాభాల్లో ముగిశాయి. అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో ట్రంప్ విజయం దాదాపు ఖరారైన వేళ.. అంతర్జాతీయ మార్కెట్లతో పాటు మన మార్కెట్లూ రాణించాయి. సెన్సెక్స్ ఇంట్రాడేలో వెయ్యి పాయింట్లకు పైగా లాభపడగా.. నిఫ్టీ 24,500 కాస్త దూరంలో నిలిచింది. మదుపర్ల సంపదగా భావించే బీఎస్ఈలో నమోదిత కంపెనీల మొత్తం విలువ ఒక్కరోజే రూ.8 లక్షల కోట్లు పెరిగి రూ.452 లక్షల కోట్లకు పెరిగింది.

అమెరికా అధ్యక్ష ఎన్నికల ఫలితాల్లో ట్రంప్ పైచేయి సాధించడంతో ముఖ్యంగా ఐటీ షేర్లలో ఇవాళ కొనుగోళ్ల మద్దతు కనిపించింది. ఇన్ఫోసిస్, టీసీఎస్, రిలయన్స్ షేర్లు సూచీలకు దన్నుగా నిలిచాయి. నిఫ్టీ ఐటీ సూచీ దాదాపు 4 శాతం మేర లాభపడింది. సూచీలోని 10 స్టాక్స్ లాభాల్లో ముగియడం గమనార్హం. ట్రంప్ ఆధిక్యంలో కొనసాగుతున్న వేళ డాలరు ఇండెక్స్ బలపడడం ఐటీ స్టాక్స్‌కు పాజిటివ్‌గా మారింది. ఆయా కంపెనీలకు అమెరికా కరెన్సీలోనే ఆదాయం వస్తుండడం ఇందుక్కారణమని అనలిస్టులు చెబుతున్నారు. మరోవైపు ట్రంప్ వస్తే చైనాపై సుంకాల మోత మోగుతుందన్న కారణంతో హాంకాంగ్, షాంఘై మార్కెట్లు నష్టాల్లో ముగిశాయి.

సెన్సెక్స్ ఉదయం 79,771.82 పాయింట్ల వద్ద (79,476.63) లాభాల్లో ప్రారంభమైంది. రోజంతా లాభాల్లోనే కొనసాగింది. ఇటీవల వరుస నష్టాలతో భారీగా పతనమైన సూచీలు కాస్త కోలుకున్నాయి. సెన్సెక్స్ మళ్లీ 80 వేల మార్కును దాటడమే కాకుండా.. ఇంట్రాడేలో 80,569.73 వద్ద గరిష్ఠాన్ని తాకింది. చివరికి 901.50 పాయింట్ల లాభంతో 80,378.13 వద్ద స్థిరపడింది. నిఫ్టీ సైతం 270.75 పాయింట్ల లాభంతో 24,484 వద్ద ముగిసింది. డాలరుతో రూపాయి మారకం విలువ 84.30గా ఉంది. సెన్సెక్స్ 30 సూచీలో టీసీఎస్, ఇన్ఫోసిస్, టెక్ మహీంద్రా, హెచ్‌సీఎల్ టెక్నాలజీస్, అదానీ పోర్ట్స్ షేర్లు ప్రధానంగా లాభపడ్డాయి. టైటాన్, ఇండస్ ఇండ్ బ్యాంక్, హిందుస్థాన్ యూనిలీవర్, యాక్సిస్ బ్యాంక్, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ షేర్లు నష్టపోయాయి. అంతర్జాతీయ మార్కెట్‌లో బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ 74.44 డాలర్ల వద్ద కొనసాగుతు ండగా.. బంగారం ఔన్సు 2733 డాలర్ల స్థాయి వద్ద ట్రేడవుతోంది

## భారత్‌లో కైలాక్ కాంపాక్ట్ ఎస్‌యూవీ

స్కోడా, కాంపాక్ట్ ఎస్‌యూవీని ఈ రోజు భారత్‌లో లాంచ్ చేసింది, దీని ప్రారంభ ధర రూ.7.89 లక్షలు. బుకింగ్‌లు డిసెంబర్ 2న ప్రారంభమవుతాయి. డెలివరీలు 2024, జనవరి 27 నుంచి మొదలవుతాయి. స్కోడా కైలాక్‌ను భారత మార్కెట్‌లో కీలక ప్లేయర్‌గా మార్చాలని కంపెనీ లక్ష్యంగా పెట్టుకుంది. కైలాక్.. మార్కెట్లో హ్యుందాయ్ వెన్యూ, టాటా నెక్సాన్, మారుతీ బ్రెజా, మహీంద్రా 3%ఙా% వంటి కార్లతో పోటి పడనుంది.




కైలాక్ లోపల భాగంలో యాపిల్ కార్‌ప్లే, ఆండ్రాయిడ్ ఆటోకు సపోర్ట్‌గా 10 అంగుళాల టచ్‌స్క్రీన్ అమర్చి ఉన్నాయి. ఈ ఎస్‌యూవీలో డిజిటల్ ఇన్‌స్ట్రుమెంట్ క్లస్టర్, వెనుక ఏసీ వెంట్‌లు, సింగిల్ పేన్ సన్‌రూఫ్ కూడా ఉన్నాయి. ఇతర సౌకర్యవంతమైన ఫీచర్లలో..కీలెస్ ఎంట్రీ, వైర్‌లెస్ ఫోన్ ఛార్జింగ్, వెంటిలేటెడ్ ఫ్రంట్ సీట్లు ఉన్నాయి. భద్రతాపరంగా కైలాక్ అన్ని వేరియంట్లలో సమగ్రమైన ఫీచర్లతో వస్తుంది. వీటిలో ఆరు ఎయిర్ బ్యాగ్‌లు, ఈబీడీతో కూడిన ఏబీఎస్, ఎలక్ట్రానిక్ స్టెబిలిటీ కంట్రోల్, ట్రాక్షన్ కంట్రోల్, ప్రయాణీకులందరికీ 3-పాయింట్ సీట్ బెల్ట్‌లు ఉన్నాయి.

## ఒక రాష్ట్రం.. ఒకే ఆర్ఆర్‌బీ






## ఎడిట్ చేసిన ఫొటోను షేర్ చేసిన మస్క్

అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో డొనాల్డ్ ట్రంప్ విజయం ఖరారైంది. ట్రంప్‌నకు మద్దతుగా టెస్లా సీఈఓ ఇలాన్‌మస్క్ ప్రచారం చేశారు. ట్రంప్ మరోసారి అధ్యక్షుడిగా బాధ్యతలు స్వీకరిస్తుండడంతో ఆయన తన ఎక్స్ ఖాతాలో ఆసక్తికర పోస్ట్ చేశారు. 2022లో ట్విటర్‌ను కొనుగోలు చేసిన సమయంలో పోస్ట్ చేసిన వీడియోను ఎడిట్ చేసి తిరిగి తాజాగా అమెరికా అధ్యక్ష ఫలితాల నేపథ్యంలో ఎక్స్ వేదికగా పంచుకున్నారు.

ఇలాన్‌మస్క్ 2022లో ట్విటర్‌ను కొనుగోలు చేసి కార్యాలయంలో ప్రవేశించే సమయంలో వినూత్నంగా సింక్‌ను చేతిలో పట్టుకున్నారు. అందుకు సంబంధించిన వీడియో క్లిప్‌ను అప్పటి ట్విటర్ ఖాతాలో షేర్ చేస్తూ 'లెట్ దట్ సింక్ ఇన్(దాన్ని మునిగిపోనివ్వండి)' అంటూ కామెంట్‌ను జోడించారు. అప్పటివరకు ప్రత్యర్థుల యాజమాన్యంలోని సంస్థను మస్క్ కొనుగోలు చేసిన నేపథ్యంలో తాను అలా కామెంట్ చేస్తూ సింక్‌తో ట్విటర్ కార్యాలయంలోకి అడుగుపెట్టారు. అమెరికా ఎన్నికలు పూర్తయి ట్రంప్ విజయం ఖరారైంది. ట్రంప్‌నకు మద్దతుగా నిలిచి దాదాపు 118 మిలియన్ డాలర్లు(రూ.984 కోట్లు) రిపబ్లికన్ పార్టీకి విరాళంగా ఇచ్చారు. ట్రంప్ మరోసారి అధ్యక్షుడి పీఠంపై కూర్చోబోతుండడంతో ఇప్పటివరకు పాలించిన ప్రత్యర్థులను ఉద్దేశించి తిరిగి మస్క్ వైట్‌హౌజ్‌ను తలపించేలా సింక్‌తో ప్రవేశించిన ఫొటోను షేర్ చేస్తూ 'లెట్ దట్ సింక్ ఇన్' అని కామెంట్ రాశారు. మస్క్ 2022లో ట్విటర్(ప్రస్తుతం ఎక్స్)ను 44 బిలియన్ డాలర్ల(రూ.3.67 లక్షల కోట్లు)కు కొనుగోలు చేశారు.

ఒకేసారి డబ్బులు చెల్లించి బంగారు ఆభరణాలను కొనుగోలు చేయలేని వినియోగదారులు గోల్డ్ డిపాజిట్ స్కీంల్లో చేరుతుంటారు. అలాంటివారు ఇలాంటి స్కీంల గురించి కొన్ని విషయాలు తెలుసుకోవాలి.



## గోల్డ్ డిపాజిట్ స్కీమ్‌లో ఇన్వెస్ట్ చేస్తే లాభమేనా?

**బంగారు ఆభరణాల స్కీంలు**

సాధారణంగా గోల్డ్ సేవింగ్/డిపాజిట్ స్కీంలు.. 12 నెలల వ్యవధిలో ప్రతి నెల వాయిదా చెల్లించి ఆభరణాలను కొనుగోలు చేయడానికి వినియోగదారులకు అవకాశాన్నిస్తాయి. ప్రస్తుతం మార్కెట్‌లో సాధారణ బంగారం షాపులు కూడా బంగారం ఆభరణాల స్కీంలను ఆఫర్ చేస్తున్నాయి. చాలా దుకాణాలు ఈ స్కీంలో 12 నెలల వరకు నగదును డిపాజిట్ చేసే అవకాశాన్ని కల్పిస్తున్నాయి. 12 నెలల తర్వాత మీరు జమ చేసిన నగదు మొత్తానికి సరిపడా బంగారు ఆభరణాలను కొనుగోలు చేసే అవకాశం ఈ స్కీం కల్పిస్తుంది. ఈ 12 నెలలు వాయిదాలు చెల్లించినందుకు కొనుగోలు చేసిన ఆభరణాలపై తరుగును లేదా తయారీ ఛార్జీలను తీసివేయొచ్చు/తగ్గించొచ్చు.

**స్కీంతో లాభమేనా?**

సాధారణంగా రోజువారీ బంగారం ధరను తెలుసుకోవడం వినియోగదారుడికి పెద్ద కష్టం కాదు. షాపులు కూడా ప్రతిరోజూ బంగారం ధరను తెలియజేసే బోర్డును పెడతాయి. ఇండియన్ బులియన్ అండ్ జ్యువెలర్స్ అసోసియేషన్‌కు చెందిన 89556 64433 నంబర్‌కు మిస్డ్ కాల్ చేస్తే చాలు.. ఆ రోజు బంగారం ధర తెలుస్తుంది. వెబ్‌సైట్‌లో కూడా ధరలు తెలుసుకోవచ్చు. అయితే, బంగారం ధర ఇంత బహిరంగంగా ఉన్నప్పుడు షాపు యజమానికి ఈ స్కీం వల్ల ప్రయోజనం ఏంటి అని వినియోగదారులకు అనుమానం రావచ్చు. కానీ, బంగారం ధరతో పాటు తయారీ ఛార్జీలు, తరుగు వంటి అదనపు ఖర్చులు వినియోగదారులకు వర్తిస్తాయి. తయారీ ఛార్జీ, తరుగు ప్రతి ఆభరణానికీ ఒకేలా ఉండదు. మారుతుంది. గరిష్ఠంగా షాపు యజమానికి లాభం కలిగేది కూడా ఇక్కడే అని వినియోగదారులు తప్పక గుర్తించాలి. స్కీంలో జీరో వేస్టేజీ/మేకింగ్ ఛార్జీలు కూడా కొన్ని డిజైన్లు, మోడల్స్‌కు మాత్రమే ఉండొచ్చు. మీరు స్కీంలో భాగంగా అవి కొనేందుకు ఇష్టపడకపోతే ఇలాంటి ఛార్జీలను చెల్లించాల్సి ఉంటుంది. ఇవన్నీ కలిపితే మీరు చెల్లించిన స్కీంలో కొంత వరకు రాబడి తగ్గే అవకాశం ఉంటుంది.



## వాట్సప్‌లోనే రివర్స్ ఇమేజ్ సెర్చ్.. త్వరలో అందుబాటులోకి

సరికొత్త ఫీచర్లతో యూజర్లను ఆకర్షిస్తున్న ప్రముఖ మెసేజింగ్ యాప్ వాట్సప్ 'రివర్స్ ఇమేజ్ సెర్చ్' సదుపాయాన్ని త్వరలోనే యూజర్లకు అందుబాటులోకి తేనుంది. యూజర్ల భద్రతను దృష్టిలోఉంచుకొని వారికి మెరుగైన ఫీచర్లు అందించడంలో భాగంగా ప్రముఖ మెసేజింగ్ యాప్ వాట్సప్ ఎప్పటికప్పుడు కొత్త ఫీచర్లను తీసుకొస్తూనే ఉంది. స్పామ్ కాల్స్‌కు చెక్ పెట్టేందుకు పలు సదుపాయాల్ని తీసుకొచ్చిన ప్లాట్‌ఫామ్ తాజాగా ఇమేజ్‌ల మూలాలను గుర్తించే పనిలో పడింది. దీనికోసం రివర్స్ ఇమేజ్ సెర్చ్ సదుపాయాన్ని ప్రవేశపెట్టింది. వాట్సప్‌లోని చిత్రాల కోసం మెసేజింగ్ యాప్ ఆప్షన్‌ను తీసుకొచ్చింది. దీని సాయంతో వాట్సప్‌లోనే నేరుగా ఇమేజ్ గురించి సెర్చ్ చేయొచ్చు. ప్లాట్‌ఫామ్‌లో నేరుగా ఈ ఆప్షన్ అందుబాటులో ఉంటుంది కాబట్టి.. ఇతర యాప్ లేదా బ్రౌజర్‌కు వెళ్లాల్సిన అవసరం లేదు. వాట్సప్ ద్వారా షేర్ చేసే కంటెంట్‌కు పారదర్శకతను మెరుగుపరచడమే ఈ ఫీచర్ లక్ష్యం.

ఎలా ఉపయోగించాలి? వాట్సప్ చాట్‌లో ఇమేజ్‌ని ఓపెన్ చేయగానే పైన కుడివైపున త్రీ డాట్స్ మెనూ కనిపిస్తుంది. దాన్ని క్లిక్ చేయగానే పలు ఆప్షన్లు దర్శనమిస్తాయి. అందులో అని ఆప్షన్ కినిపిస్తుంది. దాన్ని క్లిక్ చేయగానే ఒక పాపప్ ఓపెన్ అవుతుంది. అందులో పై క్లిక్ చేసి రివర్స్ ఇమేజ్ సెర్చ్‌ను మొదలుపెట్టొచ్చు. అయితే ఇలా వెబ్ సెర్చ్ కోసం గూగుల్‌కు పంపే ఫొటోలు గోప్యంగా ఉంటాయని, మెటాతో షేర్ అవ్వవంటూ వాబీటా ఇన్ఫో స్పష్టం చేసింది. ఇక ఇమేజ్ గురించి సెర్చ్ చేయగానే దానికి సంబంధించిన మూలం, ఆ ఫొటో ఎక్కడినుంచి వచ్చింది, ఆన్‌లైన్‌లో ఈ ఫొటో వినియోగించిన ఇతర సందర్భాలు.. ఇలా అన్నీ కనిపిస్తాయి. అంతేకాదు ఆ ఫొటోను ఎడిట్ చేశారా, తప్పుదారి పట్టించేలా మార్చాలా అనే విషయాన్ని కూడా తెలుసుకోవచ్చు. కచ్చితత్వాన్ని అంచనావేయడం సులభతరం కానుంది. మొదటి బీటా యూజర్లకు ఈ ఫీచర్ అందుబాటులోకి రానుందని వాబీటా ఇన్ఫో తన బ్లాగ్‌లో పంచుకుంది. సంబంధిత ఫొటోను పోస్ట్ చేసింది.

# రెడ్డీస్ లాభం రూ.1,342 కోట్లు

డాక్టర్ రెడ్డీస్ లేబొరేటరీస్.. సెప్టెంబరుతో ముగిసిన త్రైమాసికంలో నిరుత్సాహకర ఫలితాలను ప్రకటించింది. జులై-సెప్టెంబరు త్రైమాసికానికి గాను కంపెనీ నికర లాభం కన్సాలిడేటెడ్ ప్రాతిపదికన 9.35 శాతం క్షీణించి రూ.1,341.50 కోట్లుగా నమోదైంది. గత ఏడాది ఇదే త్రైమాసికంలో లాభం రూ.1,480 కోట్లుగా ఉంది. త్రైమాసిక సమీక్షా కాలంలో కంపెనీ మొత్తం ఆదాయం మాత్రం 16.51 శాతం వృద్ధితో రూ.6,880.20 కోట్ల నుంచి రూ.8,016.20 కోట్లకు చేరుకుంది. ఒక త్రైమాసిక కాలంలో రూ.8,000 కోట్ల ఆదాయాన్ని ఆర్జించటం ఇదే తొలిసారని కంపెనీ పేర్కొంది. ఈ కాలంలో గ్లోబల్ జెనరిక్స్ ఆదాయాలు మెరుగ్గా ఉండటం ఎంతగానో కలిసివచ్చిందని డాక్టర్ రెడ్డీస్ తెలిపింది.

వర్ధమాన మార్కెట్లు సహా భారత్, యూరప్, అమెరికా మార్కెట్ల నుంచి రెవెన్యూలు అంచనాలకు తగ్గట్టుగా ఉన్నాయని పేర్కొంది. త్రైమాసిక కాలంలో మొత్తం నిర్వహణ వ్యయాలు 34.3 శాతం వృద్ధి చెంది రూ.3,021.80 కోట్లకు చేరుకున్నాయని తెలిపింది. కంపెనీకి చెందిన అన్ని విభాగాలు నిలకడైన వృద్ధిని సాధించటంతో సెప్టెంబరు త్రైమాసికంలో మెరుగైన ఫలితాలు రాబట్టుకోగలిగినట్లు డాక్టర్ రెడ్డీస్ కో చైర్మన్, ఎండీ జీవీ ప్రసాద్ అన్నారు. నెస్లే భాగస్వామ్యంలో ఏర్పాటు చేసిన సంస్థ కార్యకలాపాలు ప్రారంభించటంతో పాటు నికోటినల్, ఇతర బ్రాండ్ల కొనుగోలు పూర్తి కావటంతో భవిష్యత్‌లో మంచి వృద్ధిని కనబరిచే అవకాశం ఉందని ఆయన పేర్కొన్నారు.




### అమెరికా ఆదాయం రూ. 3,728 కోట్లు

సెప్టెంబరు త్రైమాసికంలో కంపెనీ గ్లోబల్ జెనరిక్స్ ఆదాయాలు 17 శాతం వృద్ధి చెంది రూ.7,157.60 కోట్లుగా ఉన్నాయని డాక్టర్ రెడ్డీస్ సీఎఫ్ఓ ఎంవీ నరసింహం చెప్పారు. కాగా అమెరికా ఆదాయాలు కూడా 17 శాతం వృద్ధితో రూ.3,728.10 కోట్లకు చేరుకున్నాయన్నారు. అమ్మకాలు గణనీయంగా పెరగటంతో పాటు అమెరికా మార్కెట్లోకి కొత్తగా నాలుగు ఔషధాలను విడుదల చేయటం కలిసివచ్చిందని ఆయన పేర్కొన్నారు.

మరోవైపు యూరప్, వర్ధమాన దేశాల మార్కెట్ల నుంచి రెవెన్యూలు వరుసగా 9 శాతం, 20 శాతం మేరకు పెరిగాయని తెలిపారు. రష్యా మార్కెట్లో కొన్ని ఔషధాల బ్రాండ్ల ధరలు పెంచటంతో పాటు అమ్మకాలు పెరగటంతో కలిసి వచ్చిందన్నారు. భారత మార్కెట్లో కూడా కంపెనీ ఆదాయాలు 18 శాతం వృద్ధి చెంది రూ.1,397.10 కోట్లకు చేరుకున్నాయని వివరించారు. ఈ కాలంలో దేశీయ మార్కెట్లోకి కంపెనీ కొత్తగా మూడు ఔషధ బ్రాండ్లను విడుదల చేసిందని నరసింహం తెలిపారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో ఇప్పటి వరకు కంపెనీ మొత్తం 16 ఔషధాలను విడుదల చేసిందని చెప్పారు.

ప్రజాభూమి



# ప్రభాస్ ఫ్యాన్స్‌కి సర్ప్రైజ్



**బ్లాక్‌బస్టర్ డైరెక్టర్ సందీప్ రెడ్డి వంగా , రెబల్ స్టార్ ప్రభాస్ తో భారీ బడ్జెట్‌లో తెరకెక్కిస్తున్న చిత్రం 'స్పిరిట్' . ప్రస్తుతం ప్రభాస్ మారుతి డైరెక్షన్‌లో పీపుల్ మీడియా ఫ్యాక్టరీ నిర్మిస్తున్న 'ది రాజా సాబ్', ప్రశాంత్ నీల్ దర్శకత్వంలో హెూంబలే ఫిలింస్ నిర్మిస్తున్న 'సలార్ 2', హను రాఘవపూడి దర్శకత్వంలో మైత్రీ మూవీ మేకర్స్ నిర్మిస్తున్న సినిమాలు లైన్‌లో ఉన్నాయి. ఈ నేపథ్యంలో స్పిరిట్ సినిమా షూట్ జరిగేది ఎప్పుడో అని.. ఫ్యాన్స్‌తోపాటు సినీ ఎక్స్‌పర్ట్స్ అనుకున్నారు. అయితే అందరికి దిమ్మతిరిగే అప్డేట్ ఇచ్చారు నిర్మాత భూషణ్ కుమార్. ఈ న్యూస్ విని ప్రభాస్ ఫ్యాన్స్ ఎగిరి గంతేస్తున్నారు.. ఇంతకీ ఆ ఎపిక్ అప్డేట్ ఏంటంటే..**

ఈ సినిమాలో ప్రభాస్ ఫస్ట్ టైమ్ పోలీసుగా కనిపించనున్నాడు. క్యారెక్టర్ మేక్ ఓవర్‌కి కూడా సమయం పడుతుంది. 'ది రాజా సాబ్', 'సలార్ 2', హను రాఘవపూడి సినిమాల్లో బిజీగా ఉన్న ప్రభాస్ 'స్పిరిట్' మూవీ స్టార్ట్ చేసేది, ఏ 2026, 2027లోనో అనుకున్నారంతా. కానీ.. మూవీ ప్రొడ్యూసర్ భూషణ్ కుమార్ ఈ సినిమా షూటింగ్ 2024, డిసెంబర్‌లోనే ప్రారంభం అని చెప్పడంతో అంత షాక్ అయ్యారు. ఫ్యాన్స్ ఎన్నో అంచనాలు పెట్టుకున్న ఈ సినిమా ఇంత తొందరగా ప్రారంభం కానుండటంతో ఫ్యాన్స్ ఫుల్ ఖుషి అవుతున్నారు. మరోవైపు ఈ సినిమా మ్యూజిక్ సెటింగ్స్‌ని సందీప్.. మ్యూజిక్ డైరెక్టర్ హర్షవర్ధన్ రామేశ్వర్‌తో కలిసి ఎప్పుడో ప్రారంభించారు.



# పవర్ ఫుల్ టైటిల్‌తో నాని

మరో పవర్ ఫుల్ టైటిల్‌తో నాని, శ్రీకాంత్ ఓదెల కాంబో మూవీ

నేచురల్ స్టార్ నాని () సెన్సేషనల్ హిట్ 'దసరా' తర్వాత హైలీ యాంటిసిపేటెడ్ సెకండ్ కొలబరేషన్ కోసం దర్శకుడు శ్రీకాంత్ ఓదెల, శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర సినిమాస్ ( సినిమాస్) నిర్మాత సుధాకర్ చెరుకూరితో మళ్లీ చేతులు కలిపారు. చిత్రంగా ఇప్పటి వరకు ప్రచారంలో ఉన్న ఈ చిత్రానికి బుధవారం టైటిల్ అనౌన్స్ చేశారు. నాని ట్విట్టర్ వేదికగా ఈ చిత్ర టైటిల్ లుక్ పోస్టర్‌ని రివీల్ చేశారు. 'ది పారడైజ్' అనే పవర్ ఫుల్ టైటిల్‌తో నాని, శ్రీకాంత్ ఓదెల మరోసారి మ్యాజిక్ చేయబోతున్నట్లుగా ఈ స్టన్నింగ్ పోస్టర్ తెలియజేస్తోంది. 'దసరా'కి 100 రెట్లు ఇంపాక్ట్‌ని క్రియేట్ చేయాలనే టార్గెట్ పెట్టుకున్నట్లు నాని ఇటీవలే చెప్పిన విషయం తెలిసిందే. ఈ టైటిల్ లుక్ చూస్తుంటే అది నిజమే అని అంగీకరించకతప్పదు. ఎందుకంటే ఈ టైటిల్ లుక్ పోస్టర్ అలాంటి ఇంపాక్ట్‌ని కలగజేస్తుంది. చార్మినార్‌తో పాటు గన్స్‌ని మిళితం చేస్తూ.. టైటిల్ లుక్‌ని ఎంతో సృజనాత్మకంగా డిజైన్ చేశారు. నాని కూడా 'యస్.. ది పారడైజ్.. శ్రీకాంత్ ఓదెల ఫిల్మ్' అంటూ ట్వీట్‌లో పేర్కొన్నారు. ప్రస్తుతం టైటిల్ లుక్ పోస్టర్ వైరల్ అవుతోంది. నాని, శ్రీకాంత్ కాంబినేషనల్‌లో వచ్చిన 'దసరా' చిత్రం పలు అవార్డులను అందుకోవడం, హ్యూజ్ పాపులారిటీని సాధించడంతో.. ఇప్పుడు రాబోతోన్న ఈ పాన్ ఇండియా చిత్రంపై భారీ అంచనాలు ఏర్పడాయి. దసరా శుభ సందర్భంగా ఈ సినిమాని గ్రాండ్‌గా లాంచ్ చేసిన విషయం తెలిసిందే. శ్రీకాంత్ ఓదెల మునుపెన్నడూ చూడని మాస్ క్యారెక్టర్‌లో నానిని ప్రెజెంట్ చేసే గ్రిప్పింగ్ స్క్రీన్‌ప్లేతో ఆకట్టుకునే, లార్జర్ దెన్ లైఫ్ కథని రూపొందించినట్లుగా తెలుస్తోంది. రీసెంట్‌గా ఈ మూవీ రెగ్యులర్ షూటింగ్ కూడా మొదలైంది. పాషనేట్ ప్రొడ్యూసర్ సుధాకర్ చెరుకూరి ఈ చిత్రాన్ని భారీ బడ్జెట్‌తో నిర్మిస్తున్నారు. ఈ ప్రాజెక్ట్ నానికి మోస్ట్ ఎక్స్‌పెన్సీవ్ సినిమా కానుంది.

# సాయి దుర్గ తేజ్ సినిమాలో సాయి కుమార్

మెగా సుప్రీమ్ హీరో సాయి దుర్గ తేజ్ 'విరూపాక్ష', 'బ్రో' బ్లాక్‌బస్టర్‌ల తర్వాత, తన కెరీర్‌లో అత్యంత ప్రతిష్టాత్మక ప్రాజెక్ట్ 18 చేస్తున్నారు. డెబ్యుటెంట్ రోహిత్ కెపి ఈ మూవీకి దర్శకత్వం వహిస్తున్నారు. 'హనుమాన్' సెన్సేషనల్ పాన్ ఇండియా విజయం తర్వాత నిర్మాతలు కె నిరంజన్ రెడ్డి, చైతన్య రెడ్డి ప్రైమ్‌షో ఎంటర్‌టైన్‌మెంట్ పై ఈ పాన్ ఇండియా ప్రాజెక్ట్‌ను హై బడ్జెట్‌తో నిర్మిస్తున్నారు. తాజాగా ఈ మూవీ క్యాస్టింగ్‌ని మేకర్స్ పరిచయం చేస్తున్నారు. ఇక తాజాగా వదిలిన సాయి కుమార్ ఇంట్రో పోస్టర్ ఆసక్తిని కలిగించడమే కాకుండా.. ఇంటెన్స్ లుక్‌ని ప్రెజంట్ చేస్తోంది. ఇటీవలే రిలీజ్ చేసిన "ఇంట్రూడ్ ఇన్‌టు ది వరల్డ్ ఆఫ్ ఆర్కాడీ" వీడియో ట్రెమండస్ రెస్పాన్స్‌ని రాబట్టుకున్న విషయం తెలిసిందే. ఓ అద్భుతమైన ప్రపంచాన్ని క్రియేట్ చేయడంలో ప్రొడక్షన్ టీమ్ డెడికేషన్‌ని ఈ వీడియో ప్రజెంట్ చేసింది. సాయి దుర్గ తేజ్ మునుపెన్నడూ చేయని పవర్ ఫుల్ క్యారెక్టర్‌లో నటిస్తున్నారు.



# బుల్లెట్ లాంటి రీటా

డాన్ కాదు... పోలీస్ కాదు... కానీ చేతిలో మాత్రం రివాల్వర్. బుల్లెట్‌లాంటి ఆ అమ్మాయి పేరు రీటా. మరి ఆమె ఎవరు? గన్ ఎందుకు చేతపట్టిందనేది తెలియాలంటే 'రివాల్వర్ రీటా' చూడాల్సిందే. పోలీస్ కాదు... కానీ చేతిలో మాత్రం రివాల్వర్. బుల్లెట్‌లాంటి ఆ అమ్మాయి పేరు రీటా. మరి ఆమె ఎవరు? గన్ ఎందుకు చేతపట్టిందనేది తెలియాలంటే 'రివాల్వర్ రీటా' చూడాల్సిందే. కీర్తి సురేశ్ ప్రధాన పాత్రధారిగా జేకే చంద్రు దర్శకత్వంలో రూపొందుతున్న చిత్రమిది. సుధన్ సుందరం, జగదీశ్ పళనిస్వామి నిర్మిస్తున్నారు. ఈ చిత్రాన్ని హాస్య మూవీస్ పతాకంపై రాజేశ్ దండా తెలుగు ప్రేక్షకుల ముందుకు తీసుకొస్తున్నారు. ఇటీవలే ఈ సినిమా టీజర్‌ని విడుదల చేశారు. ఆన్ ది వే... అంటూ రీటా పాత్రలో ఊరించింది కీర్తిసురేశ్. యాక్షన్, థ్రిల్లింగ్ అంశాలతో కూడిన కథతో ఈ చిత్రం రూపొందుతోంది. రెండు తెలుగు రాష్ట్రాల్లో ఘనంగా చిత్రాన్ని విడుదల చేస్తామని రాజేశ్ దండా ఓ ప్రకటనలో తెలిపారు. రాధికా శరత్‌కుమార్, రెడిన్ కింగ్‌స్లే తదితరులు నటించిన ఈ చిత్రానికి సంగీతం: సీన్‌రోల్డాన్.





**నటి మనీషా కొయిరాలా తాజాగా ఓ ఇంటర్వ్యూలో క్యాన్సర్ చికిత్స రోజులను గుర్తుచేసు కున్నారు. చికిత్స తీసుకొనే సమయంలో తను అనుభవించిన నొప్పిని, భరించలేని బాధను వివరించారు. తల్లి ప్రోత్సాహం, ఆమె ఇచ్చిన ధైర్యం వల్లే ఆ మహమ్మారి నుంచి బయటపడినట్లు తెలిపారు.**

# ఆ సమయంలో చనిపోతాననుకున్నా

2012లో మనీషా అండాశయ క్యాన్సర్ బారినపడ్డారు. మూడేళ్ల చికిత్స అనంతరం 2015లో ఆమె క్యాన్సర్‌ను జయించారు. ఈవిషయంపై ఆమె మాట్లాడుతూ.. 'క్యాన్సర్‌కు చికిత్స తీసుకున్న రోజులు నాకు ఇంకా గుర్తున్నాయి. అప్పుడు భరించలేని బాధ, నొప్పిని అనుభవించాను. అవే నాకు చివరి రోజులనుకున్నా. ఎలాంటి లక్షణాలు లేకుండా చివరిదశలో ఉన్నప్పుడు ఈ మహమ్మారి నాలో ఉందని తెలిసింది. మొదట అందరిలాగే భయపడ్డాను. చనిపోతాననుకున్నా. న్యూయార్క్‌లో ఉన్న గొప్ప వైద్యులు నాకు చికిత్స అందించారు. ఆరు నెలలు అక్కడే ఉన్నాను. 11 గంటలు ఆపరేషన్ చేశారు. కీమో థెరపీ గురించి నా కుటుంబానికి కూడా వైద్యులు వివరించారు. వైద్యం కొనసాగుతున్న సమయంలో అమ్మ నాకోసం ఎన్నో పూజలు చేసింది. మహా మృత్యుంజయ హెూమాలు జరిపించింది. 'మనీషా, నీకు ఏం కాదు.. ధైర్యంగా ఉండు' అంటూ అమ్మ నిరంతరం నన్ను ప్రోత్సహించేది. ఆమె ఇచ్చిన ధైర్యంతోనే నేను ఆ మహమ్మారిని జయించాను. ఈ జీవితం నాకు దేవుడిచ్చిన రెండో అవకాశం' అని మనీషా ఆ రోజులను గుర్తుచేసుకున్నారు.



# జడ్జ్ చేయకండి

హీరోయిన్ సమంత ఈ మధ్య తరుచూ వార్తల్లో నిలుస్తున్నారు. తాజాగా తన బరువుపై ఓ నెటిజన్ చేసిన కామెంట్‌పై సమంత ఆగ్రహం వ్యక్తం చేసింది. హీరోయిన్ సమంత ఈ మధ్య తరుచూ వార్తల్లో నిలుస్తున్నారు. ఆ మధ్య ఆరోగ్యానికి సంబంధించి కొన్ని టిప్స్ ఇచ్చింది సమంత. అయితే దీనిపై పెద్ద వివాదామే చేలరేగింది. మయోసైటిస్ వ్యాధికి సంబంధించిన ట్రీట్‌మెంట్‌ను సోషల్ మీడియాలో షేర్ చేసింది. దీనిపై రియాక్ట్ అయిన ఓ డాక్టర్ ఇలాంటివి చెప్తున్న సమంతను జైలులో పెట్టాలని రాసుకొచ్చాడు. ఒక రకంగా వార్నింగ్ ఇచ్చాడు. దీనిపై స్పందించిన సమంత తన డాక్టర్ గైడెన్స్ లో మాత్రమే తను ఇవన్నీ చేశానని చెప్పుకొచ్చింది. దీనిపై పలువురు హీరోయిన్లు సైతం రియాక్ట్ అయ్యారు. ఆ తర్వాత సమంతకు ఆ డాక్టర్ సారీ కూడా చెప్పడం జరిగింది. తాజాగా ఇన్‌స్టాగ్రామ్‌లో క్యూ అండ్ ఎ సెషన్‌లో భాగంగా అభిమానులు అడిగిన ప్రశ్నలకు సమాధానాలు ఇచ్చింది. ఈక్రమంలోనే ఓ నెటిజన్ సమంత బరువు గురించి ప్రశ్నించాడు. మళ్లీ బరువు పెరగొచ్చు కదా అని ఓ నెటిజన్ కామెంట్ పెట్టాడు.అయితే ఆ నెటిజన్ చేసిన కామెంట్‌పై సమంత ఆగ్రహం వ్యక్తం చేసింది.

# నలుగురు భారతీయ సినీ దిగ్గజాల శతాబ్ధి ఉత్సవాలు




భారతీయ సినిమాను బహుముఖీనంగా తీర్చిదిద్దిన నలుగురు సినీ దిగ్గజాలకు 55వ భారత అంతర్జాతీయ చలనచిత్రోత్సవం తగిన రీతిలో గౌరవించనున్నది. సినిమా రంగంలో అసాధారణ సేవలందించిన- రాజ్ కపూర్, తపన్ సిన్హా, అక్కినేని నాగేశ్వరరావు (ఏఎన్నార్), మహమ్మద్ రఫీల గౌరవార్థం.. ఇఫీ ప్రత్యేక కార్యక్రమాల్ని రూపొందించింది. వీటిలో అనేక సినిమా ప్రదర్శనలు, ముఖాముఖి కార్యక్రమాలు, ఇంకా ఇతర కార్యక్రమాల ద్వారా ఈ కళాకారుల గురించి ప్రతినిధులకు పరిచయం చేస్తారు. కాలదోషం పట్టని అపురూప చిత్రాలను పునరుద్ధరించిన ఎన్ఎఫ్ డీసి ఎన్ఎఫ్ఏఐ. అజరామరంగా నిలిచే ప్రముఖుల చిత్రాలను ప్రదర్శించడం ద్వారా ఇఫీ ఆయా కళాకారులకు నివాళి అర్పించనున్నది. ఎన్ఎఫ్ డీసీ - ఎన్ఎఫ్ఏఐ అపురూప చిత్రాలను పునరుద్ధరించాయి. భారత సినీ చరిత్రలో పేరెన్నిక గన్న చలన చిత్రాలను ప్రేక్షకులకు పరిచయం చేయాలని నిర్ణయించారు. పాత చిత్రాలకు కొత్త హంగులు అందించడం ద్వారా వాటిని పునరుద్ధరించి, ప్రేక్షకులకు కనువిందు చేయనున్నారు. డిజిటల్ గా పునరుద్ధరించిన రాజ్ కపూర్ చిత్రం ఆవారాను ప్రదర్శించనున్నారు. సగటు మనిషి జీవితంలోని ఆత్మీయతానురాగాలు, హాస్యం, సహానుభూతులను కళ్లకు కట్టినట్లు రాజ్ కపూర్ ఆ సినిమాలో చూపించారు. పునరుద్ధరించిన సినిమాను ప్రదర్శించడం ద్వారా- రాజ్ కపూర్- భారతీయ సినిమాకు అందించిన అద్వితీయమైన సేవలతోపాటు, సామాజిక అంశాలను నిశితంగా, ఆర్ద్రంగా చిత్రించిన వైనాన్ని కళ్లకు కట్టనున్నారు.


ప్రజాభూమి



# ఐపీఎల్ మెగా వేలం..


## ఈ స్టార్ ఆటగాళ్ల కనీస ధర ఎంతంటే?

ఐపీఎల్ మెగా వేలాన్ని నవంబర్ 24, 25వ తేదీల్లో జెడ్డా (సౌదీ అరేబియా)లో నిర్వహించనున్నారు. సోమవారంతో ఆటగాళ్ల నమోదు అధికారికంగా ముగియగా.. మొత్తం 1574 మంది క్రికెటర్లు వేలం కోసం పేర్లు నమోదు చేసుకున్నారు. ఇందులో 1165 మంది భారతీయులు, 409 మంది విదేశీయులు ఉన్నారు. ఈసారి మెగా వేలంలో చాలామంది భారత స్టార్ ఆటగాళ్లున్నారు. వీరు భారీ ధర పలికే ఛాన్స్ ఉంది. గత సీజన్ వరకు కెప్టెన్‌లుగా ఉన్న రిషభ్ పంత్ (ఢిల్లీ), కేఎల్ రాహుల్ (లఖ్‌నవూ), శ్రేయస్ అయ్యర్ (కోల్‌కతా)లను ఫ్రాంఛైజీలు అట్టిపెట్టుకోలేదు. ఈ ముగ్గురు స్టార్ ఆటగాళ్లు తమ కనీస ధర రూ.2 కోట్లుగా నిర్ణయించుకున్నారు. రవిచంద్రన్ అశ్విన్, యుజ్వేంద్ర చాహల్, మహ్మద్ షమి, ఇషాన్ కిషన్, దీపక్ చాహర్, వెంకటేశ్ అయ్యర్, అవేశ్ ఖాన్, ముకేశ్ కుమార్, భువనేశ్వర్ కుమార్, ప్రసిద్ధ్ కృష్ణ, టి.నటరాజన్, దేవ్‌దత్ పడిక్కల్, కృనాల్ పాండ్య, హర్షల్ పటేల్, మహ్మద్ సిరాజ్, అర్ష్‌దీప్ సింగ్, వాషింగ్టన్ సుందర్, శార్దూల్ ఠాకూర్, ఖలీల్ అహ్మద్, ఉమేశ్ యాదవ్ కూడా రూ.2 కోట్ల కనీస ధరతో వేలంలో పేరు నమోదు చేసుకున్నారు. సర్ఫరాజ్ ఖాన్, పృథ్వీ షా బేస్ ధర రూ.75 లక్షలుగా నిర్ణయించుకున్నారు. గత సీజన్‌లో రూ.24.50 కోట్ల ధర పలికిన మిచెల్ స్టార్క్ రూ.2 కోట్ల బేస్ ధరతో వేలంలోకి వస్తున్నాడు.



### తొలిసారి ఐపీఎల్ వేలంలోకి ఇంగ్లాండ్ వెటరన్ పేసర్

ఇంగ్లాండ్ మాజీ పేసర్ జేమ్స్ అండర్సన్‌తొలిసారి ఐపీఎల్‌లో ఆడటం కోసం మెగా వేలంలో పేరు నమోదు చేసుకున్నాడు. అతడు రూ.1.25 కోట్ల కనీస ధరతో వేలంలో బరిలో నిలిచాడు. టెస్టు క్రికెట్‌లో అత్యధిక వికెట్లు (704) పడగొట్టి అండర్సన్ రికార్డు సృష్టించాడు. జిమ్మీ తన చివరి టీ20 మ్యాచ్ 2014లో ఆడటం విశేషం. ఇటీవల అంతర్జాతీయ క్రికెట్‌కు వీడ్కోలు పలికిన అండర్సన్ మళ్లీ టీ20 క్రికెట్ ఆడాలనే ఆసక్తితో ఉన్నాడు. 2004లో టీ20ల్లోకి అరంగేట్రం చేసిన అండర్సన్.. కెరీర్ మొత్తంలో 44 టీ20లే ఆడి 41 వికెట్లు పడగొట్టాడు.



# రీటైన్ చేయకపోయినా ఆర్సీబీతోనే మ్యాక్స్‌వెల్

ఐపీఎల్ మెగా ఆక్షన్‌కు ముందు తమ రిటెన్షన్ లిస్ట్‌ను ప్రకటించింది రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు. అయితే ఆశ్చర్యకరంగా ఆస్ట్రేలియా విధ్వంసకారుడు గ్లెన్ మాక్స్‌వెల్‌ను ఆర్సీబీ రీటైన్ చేసుకోలేదు. ఐపీఎల్ మెగా ఆక్షన్-2025కు ముందు తమ రిటెన్షన్ లిస్ట్‌ను ప్రకటించింది రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు. సీనియర్ బ్యాటర్ విరాట్ కోహ్లీతో పాటు యంగ్‌స్టర్ రజత్ పాటిదార్, పేసర్ యష్ దయాల్‌ను రీటైన్ చేసుకుంది ఆర్సీబీ. కానీ ధనాధన్ ఇన్నింగ్స్‌లతో విరుచుకుపడే ఆస్ట్రేలియా విధ్వంసకారుడు గ్లెన్ మాక్స్‌వెల్‌ను మాత్రం అట్టిపెట్టుకోలేదు. గత సీజన్‌లో అతడు దారుణంగా విఫలమవడం వల్లే తీసుకోలేదని తెలుస్తోంది. అంతకుముందు సీజన్లలో దుమ్మురేపిన మ్యాక్సీని రీటైన్ చేసుండాల్సిందనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. అయితే ఆర్సీబీతో తన ప్రయాణం ముగియలేదని మ్యాక్సీ అనడంతో ఇదెక్కడి ట్విస్ట్ అని అంతా షాక్ అవుతున్నారు. అసలు ఈ విధ్వంసకారుడు ఏమన్నాడో ఇప్పుడు చూద్దాం..

### సంతోషంగా ఉన్నా

'ఆర్సీబీ ఫ్రాంఛైజీ నుంచి మో బోబాట్, ఆండీ ఫ్లవర్ నాతో జూమ్ కాల్ ద్వారా మాట్లాడారు. అట్టిపెట్టుకోకపోవడానికి గల కారణాలను వాళ్లు వివరించారు. సుదీర్ఘంగా మాట్లాడుకున్నాం. టీమ్ ప్లానింగ్, స్ట్రాటజీలు, అనుకున్న ఫలితాలు రాబట్టడానికి ఎలా ముందుకెళ్లాలని అనుకుంటున్నారనే విషయాల మీద చర్చించాం. జట్టు తీసుకున్న నిర్ణయంతో నేను హ్యాపీగా ఉన్నా. వాళ్లు తమ స్టాఫ్‌లో కొంతమందిని మారుస్తున్నారు. ప్లేయర్లతో డిస్కస్ చేయడానికి ముందు వాళ్లు దీనికి క్రమబద్ధీకరించాలి. ఈ ప్రక్రియకు కొంత టైమ్ పడుతుందని నేను అర్థం చేసుకున్నా. ఆర్సీబీతో నా జర్నీ ముగిసిందని మాత్రం చెప్పను ' అని మ్యాక్స్‌వెల్ చెప్పుకొచ్చాడు.

### హామీ ఇచ్చారా?

బెంగళూరు ఫ్రాంఛైజీలోకి తిరిగి రావాలని అనుకుంటున్నానని మ్యాక్స్‌వెల్ తెలిపాడు. ఇది గొప్ప జట్టు అని.. ఇక్కడ తన సమయాన్ని చాలా ఆస్వాదించానని పేర్కొన్నాడు. మ్యాక్సీ మాటలను బట్టి చూస్తే వేలంలో అతడ్ని పక్కా తీసుకుంటామని యాజమాన్యం నుంచి హామీ లభించి ఉంటుందని సోషల్ మీడియాలో నెటిజన్స్ అంటున్నారు.

# కల సాకారం దిశగా..

ఒలింపిక్స్ ఆతిథ్యానికి పట్టుదలగా ఉన్న భారత్ ఆ దిశగా ఓ అడుగు వేసింది. 2036 ఒలింపిక్స్, పారాలింపిక్స్ నిర్వహణకు సంబంధించి ఆసక్తి వ్యక్తీకరణ (ఎల్‌వోఐ) లేఖను అందజేసింది. ఈమేరకు లేఖను అక్టోబరు ఒకటిన అంతర్జాతీయ ఒలింపిక్ కమిటీ (ఐఓసీ)కి భారత ఒలింపిక్ సంఘం (ఐఓఏ) పంపింది. 'ఈ మహదావకాశం దేశానికి గణనీయమైన ప్రయోజనం చేకూరుస్తుంది. ఆర్థికాభివృద్ధికి ఊతం ఇవ్వడంతోపాటు, సామాజిక పురోగతికి, యువత సాధికారితకు దోహదం చేస్తుంది' అని కేంద్ర క్రీడాశాఖ పేర్కొంది.

2036 విశ్వక్రీడలకు ఆతిథ్యమివ్వాలన్న ఆకాంక్షను ప్రధాని మోదీ గత ఏడాది వ్యక్తంజేసిన విషయం తెలిసిందే. వచ్చే సంవత్సరం ఐఓసీ ఎన్నికలు జరిగాక 2036 ఒలింపిక్స్ వేదికపై నిర్ణయం తీసుకుంటారు. సౌదీ అరేబియా, ఖతార్, టర్కీ సహా పలు దేశాలనుంచి భారత్ తీవ్రమైన పోటీ ఎదుర్కొంటోంది. ఆసక్తి వ్యక్తీకరణ లేఖ సమర్పించడమంటే..ఒలింపిక్స్ ఆతిథ్య దేశం ఎన్నిక ప్రక్రియలో 'అనధికార చర్చల' నుంచి 'నిరంతర సంప్రదింపుల' దిశగా అడుగులు పడినట్టే.



ఈ దశలో ఆయా దేశాల ఒలింపిక్స్ నిర్వహణ సత్తాపై అధ్యయనాన్ని ఐఓసీ ప్రారంభిస్తుంది. ఇందులో భాగంగా మానవ హక్కులు, సామాజిక వ్యాపార బాధ్యత, ప్రకృతి పరిరక్షణ ద్వారా సుస్థిర సాధించడం.. తదితర అంశాలను ఐఓసీ సునిశితంగా పరిశీలిస్తుంది. ఇది పూర్తయ్యాక 'లక్ష్యిత సంప్రదింపు'ల దశ మొదలవుతుంది. ఈ దశలో..ఒలింపిక్స్ ఆతిథ్యానికి సంబంధించి అధికారిక బిడ్ సమర్పించాల్సి ఉంటుంది. దీనిని ఐఓసీకి చెందిన 'భవిష్య ఆతిథ్య కమిషన్' అంచనా వేస్తుంది. ఆపై ఆతిథ్య దేశ ఖరారుకు ఎన్నిక నిర్వహణతో మొత్తం ప్రక్రియ ముగుస్తుంది. ఇక..ఒలింపిక్స్ నిర్వహించాలన్న భారత ప్రతిపాదనకు ఐఓసీ చీఫ్ థామస్ బాచ్ సంపూర్ణంగా మద్దతు పలుకుతుండడం విశేషం. 2010లో ఢిల్లీ కామన్వెల్త్ క్రీడల ద్వారా చివరిసారిగా భారత్ ఓ పెద్ద క్రీడా సంరంభానికి ఆతిథ్యం ఇచ్చింది.

### అహ్మదాబాద్ ఆతిథ్య నగరం!

2036 ఒలింపిక్స్ ఆతిథ్య నగరం రేసులో అహ్మదాబాద్ ముందంజలో ఉన్నట్టు తెలిసింది. కాగా..ఐఓఏ అధ్యక్షురాలు పీటీ ఉష సహా పలువురు ఉన్నతస్థాయి దేశ క్రీడా పరిపాలకులు పారిస్ ఒలింపిక్స్ సందర్భంగా మన దేశానికి మద్దతు కూడగట్టే ప్రయత్నాలు చేశారు. ఒలింపిక్స్ ఆతిథ్యం దక్కించుకోవడంలో సఫలమైతే..స్వదేశీ క్రీడలు ఖోఖో, కబడ్డీ, యోగాలను కూడా విశ్వక్రీడల్లో ప్రవేశపెట్టాలని భారత్ యోచిస్తోంది. అలాగే చెస్, టీ20 క్రికెట్, స్క్వాష్ అంశాలకు కూడా స్థానం కల్పించాలని భావిస్తోంది. ఈమేరకు కేంద్ర క్రీడల మంత్రి మన్‌సుఖ్ మాండవ్యకు ఒలింపిక్స్ ఆతిథ్యానికి సంబంధించిన సవివర పత్రాన్ని భారత క్రీడాప్రాధికార సంస్థ 'మిషన్ ఒలింపిక్ సెల్' ఇప్పటికే అందజేసింది.




# అతిపెద్ద సవాలు అదే..

ఆస్ట్రేలియా మాజీ కెప్టెన్ రికీ పాంటింగ్ బోర్డర్-గావస్కర్ ట్రోఫీ గురించి మాట్లాడాడు. సిరీస్‌ను ఆసీస్ 3-1తో కైవసం చేసుకుంటుందని ధీమా వ్యక్తం చేశాడు. కివీస్‌తో మూడు టెస్టుల సిరీస్‌ను భారత్ అవమానకర రీతిలో 0-3తో కోల్పోయింది. న్యూజిలాండ్ చేతిలో ఘోర పరాభవం చవిచూసిన టీమ్‌ఇండియా ఇప్పుడు కీలక సమరానికి సిద్ధమవుతోంది. నవంబర్ 22 నుంచి బోర్డర్-గావస్కర్ ట్రోఫీ ప్రారంభంకానుంది. త్వరలోనే భారత జట్టు ఆస్ట్రేలియాకు బయలుదేరనుంది. ఈ సిరీస్‌కు సీనియర్ పేసర్ మహ్మద్ షమి అందుబాటులో లేడు. అతడు ఇంకా గాయం నుంచి పూర్తిస్థాయిలో కోలుకోకపోవడంతో ఎంపిక చేయలేదు. పేస్ బౌలింగ్‌కు అనుకూలించే ఆస్ట్రేలియా పిచ్‌లపై షమి ఇంతకుముందు సిరీస్‌ల్లో మంచి ప్రభావం చూపించాడు. ఇప్పుడతను లేకపోవడం టీమ్‌ఇండియాకు గట్టిదెబ్బే. ఈ నేపథ్యంలోనే ఆస్ట్రేలియా మాజీ కెప్టెన్ రికీ పాంటింగ్ బోర్డర్-గావస్కర్ ట్రోఫీ గురించి మాట్లాడాడు. సిరీస్‌ను ఆసీస్ 3-1తో కైవసం చేసుకుంటుందని ధీమా వ్యక్తం చేశాడు. షమి ఆడకపోవడం ఆస్ట్రేలియాకు కలిసొస్తుందని పేర్కొన్నాడు. "ఐదు టెస్టు మ్యాచ్‌ల సిరీస్‌లో భారత్ ఒక మ్యాచ్ గెలుస్తుందని భావిస్తున్నాను. ఆస్ట్రేలియా కాస్త బలంగా కనిపిస్తోంది. ఆస్ట్రేలియా సిరీస్‌ను 3-1తో గెలుస్తుందని అంచనా వేస్తున్నా. మునుపటితో పోలిస్తే ఆసీస్ విజయావకాశాలు పెరుగుతాయి. మహ్మద్ షమి లేకపోవడం భారత్ బౌలింగ్ బృందంలో భారీ లోటు కనిపిస్తోంది. షమి ఫిట్‌గా ఉంటాడా? లేదా అనే ఊహాగానాలు ఆగస్టు నుంచి ఇప్పటికీ వస్తున్నాయి. ఒక టెస్టు మ్యాచ్‌లో 20 వికెట్లు తీయడం అనేది భారత్‌కు అతిపెద్ద సవాలుగా భావిస్తున్నాను. ప్రస్తుతం ఉన్న భారత బ్యాటింగ్ బృందం బాగా ఆడుతుందని భావిస్తున్నా" అని పాంటింగ్ పేర్కొన్నాడు.

# టైటాన్స్ ఉత్కంఠ విజయం




ప్రో కబడ్డీ లీగ్(పీకేఎల్)లో మరోపోరు అభిమానులను కట్టిపడేసింది. గచ్చిబౌలి స్టేడియం వేదికగా బుధవారం హోరాహోరీగా సాగిన పోరులో తెలుగు టైటాన్స్ 35-34 తేడాతో తమిళ్ తలైవాస్‌పై ఉత్కంఠ విజయం సాధించింది. పీకేఎల్-8వ సీజన్ తర్వాత తలైవాస్‌పై టైటాన్స్‌కు ఇదే తొలి విజయం కావడం విశేషం. టైటాన్స్ తరఫున స్టార్ రైడర్ పవన్ సెహ్రావత్ 12 పాయింట్లతో అదరగొట్టగా, అశిష్ నార్వల్(9), విజయ్ మాలిక్(4) ఆకట్టుకున్నారు. మరోవైపు తలైవాస్ జట్టులో సచిన్ 17 పాయింట్లతో టాప్‌స్కోరర్‌గా నిలిచినా జట్టును గెలిపించలేకపోయాడు. సచిన్‌కు తోడు నితీశ్‌కుమార్(4), నరేందర్(3) ఫర్వాలేదనిపించారు. పీకేఎల్‌లో 1000 పాయింట్ల క్లబ్‌లో సచిన్ తాజాగా చేరాడు. వరుసగా హ్యాట్రిక్ విజయంతో టైటాన్స్ 21 పాయింట్లతో 4వ స్థానంలోకి దూసుకురాగా, తలైవాస్ 21 పాయింట్లతో మూడులో ఉంది.

లీగ్ సాగుతున్న కొద్దీ జట్ల మధ్య పోరు నువ్వానేన్నా అన్నట్లు హోరాహోరీగా సాగుతున్నది. గత సీజన్‌లో అభిమానులను తీవ్రంగా నిరాశపరిచిన తెలుగు టైటాన్స్ ఈసారి అంచనాలకు అనుగుణంగా ముందుకెళుతున్నది. స్థానిక అభిమానుల మద్దతుతో ప్రత్యర్థి జట్లపై ఆధిపత్యం ప్రదర్శిస్తున్నది. లీగ్‌లో ప్లేఆఫ్స్‌కు సాధించాలంటే ప్రతీ మ్యాచ్ కీలకమైన నేపథ్యంలో అన్ని జట్లు తుదికంటా పోరాడుతున్నాయి. ప్రతీ పాయింట్‌ను కీలకంగా భావిస్తూ దూకుడు ప్రదర్శిస్తున్నారు. ఇప్పుడు ఇదే కోవలో తెలుగు టైటాన్స్, తమిళ్ తలైవాస్ మధ్య పోరులో తొలి అర్ధభాగం ఉత్కంఠగా సాగింది. తొలి 20 నిమిషాల ఆట ముగిసే సరికి టైటాన్స్ 20-17 తేడాతో తలైవాస్‌పై ఆధిక్యం ప్రదర్శించింది. స్టార్ రైడర్ పవన్ సెహ్రావత్ తనదైన జోరు కనబరుస్తూ టైటాన్స్ కీలక పాయింట్లు అందించాడు. తొలి రెండు రైడ్లలో అంతగా ఆకట్టుకోలేకపోయిన పవన్ ఆ తర్వాత జూలు విదిల్చాడు. మ్యాచ్ 18వ నిమిషంలో విజయ్ మాలిక్ రైడ్‌తో టైటాన్స్ పాయింట్ల వేట ప్రారంభించింది. మరో ఎండ్‌లో పవన్ కూడా జతకలువడంతో టైటాన్స్ టాప్‌గేర్‌లోకి దూసుకొచ్చింది.

మ్యాచ్ 12వ నిమిషంలో హిమాంశు, రోనక్ ఇద్దరిని పవన్ ఔట్ చేయడం ద్వారా తలైవాస్ తొలిసార ఆలౌటై టైటాన్స్‌కు నాలుగు పాయింట్లు సమర్పించుకుంది. సబ్‌స్టిట్యూట్‌గా వచ్చిన సచిన్ 11వ నిమిషంలో కిషన్, అశిష్‌ను ఔట్ చేసి తలైవాస్‌ను పోటీలోకి తీసుకొచ్చాడు. ఇక్కణ్నుంచి పోటీ మరింత రంజుగా మారింది. 6వ నిమిషంలో డూ ఆర్ డై రైడ్‌కు వచ్చిన టైటాన్స్ రైడర్ అశిష్ నార్వల్..అభిషేక్‌ను ఔట్ చేసి పాయింట్ కొల్లగొట్టాడు. తొలి అర్ధభాగం మరో 4 నిమిషాల్లో ముగుస్తుందనగా రైడ్‌కు వెళ్లిన పవన్‌ను.. నితీశ్‌కుమార్ సూపర్ ట్యాకిల్‌తో కట్టడి చేశాడు. ఓవైపు టైటాన్స్ తరఫున పవన్, మరోవైపు తలైవాస్‌కు సచిన్ పాయింట్ల వేటలో తమదైన దూకుడు ప్రదర్శించారు. రైడ్‌కు వెళ్లడం ఆలస్యం పాయింట్ పక్కా అన్న రీతిలో దూసుకెళ్లారు. ప్రథమార్థంలో తలైవాస్‌పై ఒకింత పైచేయి సాధించిన టైటాన్స్..కీలకమైన ద్వితీయార్థంలో తడపబడింది.